నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

గురువారం సెప్టెంబర్ 19, 2024

భద్రకాళి ఆలయంలో పీసీసీ అధ్యక్షుడి పూజలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ భద్రకాళి గుడికి బుధవారం ఇటీవల నూతనంగా ఎన్నికైన పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ మొట్టమొదటిసారిగా వరంగల్ విచ్చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు, మడిపల్లి కృష్ణ కలిసి జ్ఞాపికను ఆయనకు అందజేసి సత్కరించారు.



గీసుగొండ : తెలంగాణ పీసీసీగా నూతనంగా ఎన్నికైన బొమ్మ మహేష్ గౌడ్ బాధ్యతలు తీసుకున్న తరువాత మంగళవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ఊకల్‌లో గల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సన్నిధికి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మహేష్‌గౌడ్‌కి ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల సుదర్శనాచార్యులు, అర్చకులు శ్రీహర్ష పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛాలతో,శాలువాలతో సన్మాన చేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,వరంగల్ ఎంపీ కడియం కావ్య,స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలు ఎర్రబెల్లి స్వర్ణ స్వామి,ఆలయ కమిటీ చైర్మన్ మాచినపల్లి బాబురావు, కోశాధికారి కొత్తగట్టు రాజేందర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి భీమగానికి సౌజన్య, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, చాడ కొమురారెడ్డి పాల్గొన్నారు.

పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు

నవతెలంగాణ-సంగెం

మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టుపల్లి ఏలియా, మందాడి లక్ష్మారెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లే విధంగా కార్యకలాపాలు సాగిస్తున్నందున వారిపై క్రమశిక్షణ చర్యల కింద పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయమై మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఉత్తర్వులకు సంబంధించిన సర్క్యులర్‌ను రిలీజ్ చేస్తూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ లు కందగట్ల నరహరి, బొల్లబోయిన కిషోర్ యాదవ్, విలాసాగరం వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి జనగాం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపెల్లి రమేష్, యూత్ అధ్యక్షులు ఆగాపాటి రాజు, సంధ్యారాణి, అప్పాల కవిత, రాజు, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.



వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలిగా డాక్టర్ శ్రీలక్ష్మి

నవతెలంగాణ-ఖానాపురం

వరంగల్ జిల్లా వెటర్నరి డాక్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలుగా ఖానాపురం పశువైద్యాధికారిని డాక్టర్ శ్రీలక్ష్మిని ఎన్నుకున్నట్లు ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నికల ఇన్చార్జ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్‌లో మెజార్టీ ఓట్లను సాధించి జిల్లా అధ్యక్ష పదవికి ఎన్నికైనట్లు పేర్కొన్నారు. వెటర్నరీ వైద్యుల హక్కుల సాధన కోసం పాటుపడుతూ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన ఖానాపురం పశు వైద్యాధికారిని డాక్టర్ శ్రీలక్ష్మికి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



వ్యవసాయ శాస్త్రవేత్తలు పంటల పరిశీలన

నవతెలంగాణ-చెన్నారావుపేట

పంటలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్తలు నాగభూషణం, రాములు, ఓం ప్రకాష్‌లు పరిశీలించారు. బుధవారం మండలంలోని కోనాపురం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పత్తి, వరి, పసుపు, మిరప, ఇతర పంటలను వారు సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పంటల పట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే అధిక దిగుబడులు సాధించడం కోసం రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఇంకేమైనా సందేహాలు ఉంటే స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించి సలహాలు, సూచనలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ శాఖ ఏడిఏ దామోదర్, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ : క్షేత్ర సందర్శనలో భాగంగా వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ నాగభూషణం, డాక్టర్ రాములు, డాక్టర్ ఓంప్రకాశ్ , నర్సంపేట ఏడిఏ దామోదర్ రెడ్డి , ఏవో నాగరాజులు పత్తి, పసుపు ,వరి పంటలను పరిశీలించారు. మండలంలోని దీక్షకుంట, నెక్కొండ గ్రామాల్లో సాగు చేస్తున్న వివిధ పంటలలో సందర్శించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా పసుపు పంటలో దుంప, ఈగ ఆశించడం గుర్తించారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బి. వసంత, నవీన్, మాజీ సర్పంచ్ సురేందర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

జీవో నంబర్ 33ని ఉపసంహరించుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-సంగెం

రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యలో స్థానికత నిర్ణయించడానికి జీవో నెంబర్ 33ని కొనసాగించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించడం వైద్య విద్యార్థులకు తీరని నష్టాన్ని కలిగిస్తుందని జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రెడ్‌క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబా లను వైద్య విద్యకు దూరం చేసే కుట్రలో భాగమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 33ను కొనసాగించాలను కోవడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. తెలంగాణ గడ్డమీద పుట్టిన వారు ఇతర రాష్ట్రాల్లో చదివినవారికి స్థానికత వర్తించకుండా జీవో నంబర్ 33ద్వారా కన్వీనర్ కోట కింద సీటు కోల్పోయే పరిస్థితి ఉంది. దీని ద్వారా ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు లబ్ధి చేకూర్చే కుట్ర ఉంది.అందుకే ఈ ప్రభుత్వం జీవో 33 ని వెనక్కి తీసుకుని, సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద విద్యార్థులకు వైద్య విద్యను దగ్గర చేయాలనీ 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్న తెలంగాణకు జిల్లాకో మెడికల్ కాలేజీ నిర్మించి నిరుపేద విద్యార్థులకు ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులను అందిస్తే, రేవంత్ రెడ్డి సర్కారు మాత్రం వైద్య విద్యను విద్యార్థులకు దూరం చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఎంబిబిఎస్ సీట్లను ఏకంగా 8915 కు పెంచుకుని రాష్ట్రాన్ని డాక్టర్ల ఫ్యాక్టరీగా తీర్చిదిద్దితే, ఆ సమున్నత లక్ష్యానికి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడుస్తోందని దుయ్యబట్టారు.



రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-రాయపర్తి

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కేంద్ర రైల్వే శాఖ మంత్రి రన్ విత్ సింగ్ బిట్టు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టి రన్ వీత్ సింగ్ బిట్టు దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రన్ వీత్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి పదవిలో ఉంటూ ప్రతిపక్ష నేతపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేసిన బిట్టును వెంటనే మంత్రిపదవి నుంచి తొలగించాలంటూ అభివర్ణించారు. రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్, నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య యాదగిరి, మచ్చ నీల్లయ్య, మచ్చ రమేష్, కోతి కళ్యాణ్, మహమూద్, చిర్ర మల్లయ్య, గబ్బెట బాబు, శ్రీను నాయక్, యాకుబ్, గౌస్ ఖాన్, సుదర్శన్ రెడ్డి, శేఖర్, సమ్మయ్య పిరని ప్రవీణ్ పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై సాంస్కృతిక ప్రదర్శన

నవతెలంగాణ- ఏటూరునాగారం (ఐటీడీఏ)

పోషణ్ అభియాన్ మిషన్, సీజనల్ వ్యాధులపై సారధి కళాకారులు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఏటూరునాగారం సిడిపిఓ ప్రేమలత ఆధ్వర్యంలో మండలంలోని రాంనగర్ లంబాడి తండా అంగన్వాడి కేంద్రాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కామెర దీపక్ బృందం అవగాహన కల్పించారు. పోషణ మాసం సీజనల్ వ్యాధులపై రకరకాల పాటలు పాడుతూ ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గుడ్లు పాలు చిరుధాన్యాలు బాలమతం లాంటి అనేక రకాల పౌష్టిక ఆహార పదార్థాలపై తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతను సీజనల్ పరంగా వచ్చే వ్యాధులపై ప్రజలకు పాటల ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్తా రవి గోల్కొండ బుచ్చన్న వీర్లసాగర్ ఎండి రహీముద్దీన్ తదితరులతో పాటు ఆయా ప్రాంత ప్రజలు పిల్లతల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.



నిండు కుండలా కోపాకుల చెరువు

మరమ్మత్తుకు నోచుకోని కాల్వలు..
చివరి ఆయకట్టుకు అందని సాగు నీరు..
ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవ చూపాలని రైతులు వేడ్కోలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

కోపాకుల చెరువు నిండకుండలా ఉన్నా ఆయకట్టుకు సక్రమంగా సాగు నీరు అందని పరిస్థితి ఉంది. చివరి ఆయకట్టుకు నీరందక పంటలు ఎండిపోయే పరిస్థితికి చేరుకోవడంతో రైతలు ఆందోళన చెందుతున్నారు.పంటలపై వేలాదిగా పెట్టుబడి నష్టపోయే పరిస్థితి ఎదురైతున్నా ప్రజాప్రతి నిధులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు వాపోతున్నారు. మండంలో ప్రధాన చెరువువైనా కోపాకుల చెరువు కిందటి 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కోపాకుల చెరువు పూర్తి స్థాయిలో నిండి మత్తడి పోసి నిండు కుండల వుంది. ప్రస్తుతం 9 అడుగుల నీటి మట్టంతో ఉంది. కోపాకుల చెరువు మొదటి నుండి చివరి ఆయకట్టు వరకు 650 ఎకరాల సాగు విస్తీర్ణం వుండేది.650 ఎకరాల సాగు విస్తీర్ణం గల కోపాకుల చెరువు దాదాపు 300 ఎకరాల రైతులు కొందరు సమీపంలో వున్న మున్నేరు వాగు కు పైపు లైన్ వేసుకొని మోటర్ల సాయంతో పంటలు సాగు చేస్తున్నారు. ఇక మిగిలింది 350 ఎకరాలు ఇందులో దాదాపు 150 ఎకరాలు మున్నేరు వాగుపై నాడు ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చోరుతో నిర్మించిన ఎత్తిపోతల పథకం మోటార్ల ద్వారా చెరువు ప్రధాన కాలువలోకి నీరు ఎత్తిపోస్తున్నారు.





అధ్వాన్నంగా పంట కాల్వలు.. అందని సాగు నీరు..

కోపాకుల చెరువు ప్రధాన కాలువలు పిచ్చి చెట్లు,గడ్డి పెరిగి అందులో నుండి నీరు సరిగా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇటు చెరువు నీళ్ల రాక,అటు లిఫ్ట్ నీళ్ల రాక చివరి ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులకు సొంత డబ్బులతో కాలువలు సరిగా చేసుకోవాలని వున్న ఇప్పటికే అధిక పెట్టుబడితో, భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోయారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవ తీసుకొని కోపాకుల చెరువు ప్రధాన కాలువలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను, పేరుకపోయిన గడ్డిని తొలగించే చర్యలు చేపట్టి పంట పొలాలకు సాగునీరు అందేలా కషి చేయాలని రైతులు కోరుతున్నారు.

భవన నిర్మాణ కార్మికులకు పథకాలను అందజేయాలి

కలెక్టర్ ఎదుట ధర్నా
బీఆర్‌టీయు రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్

నవతెలంగాణ-వరంగల్

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వమే సంక్షేమ పథకాలు అందజేయాలని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ అన్నారు. వరంగల్ కలెక్టరేట్ ఎదుట బుధవారం తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తూ మరణం, సహజ మరణం,శాశ్వత పాక్షిక అంగవైకల్యం జరిరిగిన ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం బాధ్యతల నుంచి తప్పుకోవాలనే నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాలి. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీని నియమించి నిధులను దారి మళ్లించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి రమేష్, దయాకర్, రాజేందర్, శ్యాంసుందర్, ఐలయ్య తదతరులు పాల్గొన్నారు.



అయోధ్యలోని అత్యాచార దోషులను శిక్షించాలి

రామాలయంలో ఘటన జరగడం దారుణం
- ఫిర్యాదుపై స్పందించని పోలీసులను సస్పెండ్ చేయాలి
- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల

నవతెలంగాణ కాశిబుగ్గ

అయోధ్య రామాలయంలో డిగ్రీ చదువుతున్న యువతిపై సామూహిక అత్యాచారం చేసిన దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువతిపై సామూహిక అత్యాచారం చేసిన దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు రంగరాజు విజయ, ఆధ్వర్యంలో ఏసి రెడ్డి నగర్ లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రత్నమాల మాట్లాడుతూ అయోధ్య జిల్లాలో డిగ్రీ చదువుతూ ఆర్థిక అవసరాల నిమిత్తం అయోధ్య రామాలయంలో క్లీనింగ్ సిబ్బందిగా పనిచేస్తున్న యువతిపై వంశీ చౌదరి, విజయ్ కుమార్, ఎండి షేర్‌ఇట్ అనే ముగ్గురు యువకులు తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని బాధిత యువతి ఆగస్టు 25న స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు దోషులను అరెస్టు చేయకపోవడం దుర్మార్గమైన చర్యగా రత్నమాల అభివర్ణించారు. పవిత్రమైన రామాలయం అందరికీ ప్రార్థనా మందిరం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రతిష్టించిన అయోధ్య రామాలయంలో ఘటన జరగడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ స్పందించి యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధితురాలు ఇచ్చిన పిటిషన్ పై స్పందించకుండా కనీస చర్యలు చేపట్టని పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో పదవికి రాజీనామా చేయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రత్నమాల డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు నల్ల రేణుక, బాషిపాక సంగీత, రాజక్క, స్వప్న, భాగ్యలక్ష్మి, ఆరూరి భాగ్య, పాల్గొన్నారు.



రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ఐవోబి బ్యాంక్‌కు బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి స్వయంగా వెళ్లి తమ శాఖ రుణమాఫీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు పరిధిలో 600మంది రైతులు 6కోట్ల రూపాయల రుణం తీసుకుంటే కేవలం 200మంది రైతులకే కోటి30లక్షల రూపాయలు మాత్రమే రుణమాఫీ అమలు అయిందని బ్యాంకు సిబ్బంది తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి పర్వతగిరి మండల రైతులకు పూర్తిగా అన్యాయం జరిగిందని, వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రైతుల పక్షాన విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసగించడం తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయలేదని అన్నారు. రైతుబంధుకు రాం..రాం.. చెప్పి రైతు రుణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు విధించి రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రైతన్నలకు సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గంటకో మాట, పూటకో మాట రోజుకో మాట మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో హామీలు ఇచ్చి రైతులను, ప్రజలను, సబ్బండ వర్గాలను మోసగిస్తున్నాడని అన్నారు. కనీసం అవగాహన లేకుండా ముఖ్యమంత్రి,మంత్రులు తలా తోక లేకుండా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేస్తున్నారని దుయ్యబడ్డారు. రాష్ట్రంలో సాగునీరు,తాగునీరు లేకుండా తెలంగాణ రాష్ట్రంను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులకు భారత రాష్ట్ర సమితి పక్షాన అం డగా నిలబడుతుందని రైతులకు హామీ ఇచ్చారు.మాజీ మంత్రి వెంట బీఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ లు మాడుగుల రాజు, కర్మిల్ల మోహన్ రావు, మాజీ సర్పంచ్‌లు గోనె సంపత్, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, అమడగాని రాజు, బానోత్ వెంకన్న, మాజీ బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేడు మంత్రులచే వైద్య కళాశాల ప్రారంభం

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేటలోని వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి రాజనర్సింహా, రాష్ట్ర రెవిన్యూ, పౌర సమాచార శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిచే ప్రారంభం కానుంది. పట్టణంలోని సర్వాపురం ప్రాంతం పాకాల రోడ్డులో నిర్మించిన కళాశాల, జనరల్ ఆసుపత్రి ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. కిందటి ప్రభుత్వం హాయంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చోరువతో రూ. 183 కోట్లతో మంజూరైన వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రి నిర్మాణాలు శరవేగతంతో సాగాయి. ప్రస్తుతం 220 పడకల సామార్థ్యం కలిగిన జనరల్ ఆసుపత్రి, 50 ఎంబీబీఎస్ సీట్లతో కళాశాల ఇటీవల వైద్య కళాశాలను ప్రారంభం చేయడానికి వైద్య శాఖ పూనుకుంది. ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మిగిలిపోయిన పనులను, తగిన పరికరాల ఏర్పాటు చేయడానికి అధికారులను పురమాయించారు. ఈ యేడాది వైద్య కళాశాలను 50ఎంబీబీఎస్ సీట్లతో తరగతులను ప్రారంభం చేయడానికి ఎన్ఎంసీ అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కళాశాలకు ప్రొఫెసర్‌లు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు, అసోసియేషన్ ప్రొఫెస ర్‌లను, బోధన వైద్యులను నియమాకం చేశారు. ఆలిండియా కోటాలో 8ఎంబీబీఎస్ సీట్లను కేటా యించగా ఇప్పటి వరకు ఒక్క విద్యార్థి మాత్రమే కళాశాలలో చేరాడు. త్వరలో కాళోజీ వైద్య యూని వర్సిటీ కేటాం ఇంచనున్న ఎంబీబీఎస్ విద్యార్థులకు తరగతులు నిర్వహించేలా జిల్లా కలెక్టర్ పలు దఫాలుగా సందర్శించి ఏర్పాట్లకై చర్యలు చేపట్టారు.



ఏనుమాముల మార్కెట్‌కు కొత్త పత్తి

- ధర క్వింటల్ రూ. 7202

నవతెలంగాణ కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం రైతులు కొత్త పత్తిని తీసుకువచ్చారు. మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల కొబ్బరికాయ కొట్టి పత్తి కొనుగోలను ప్రారంభించారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన కామిని రాజేష్ అనే రైతు రెండు బస్తాల కొత్త పత్తిని తీసుకురాగా కామాక్షి ట్రేడర్స్ అర్తి ద్వారా సప్తగిరి జిన్నింగ్ కాటన్ మిల్ ఖరీదుదారు క్వింటల్ రూ.7202 ధర పెట్టి కొనుగోలు చేశారు.



భారీస్థాయిలో చెట్లు కూలడం బాధాకరం

రాష్ట్ర అటవీ అభివద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

మేడారం అడవుల్లో సుడిగాలికి నేల కూలిన వక్షాలను పరిశీలించిన పొదెం వీరయ్య

మేడారం వనదేవతలకు ప్రత్యేక మొక్కులు

నవతెలంగాణ-తాడ్వాయి

గత నెల 31న తుఫాను దాటికి లక్షల చెట్లు, భారీ వక్షాలు నేల రాలి, కూలిపోవడం చాలా బాధాకరమని, తెలంగాణ అటవీ అభివద్ధి సంస్థ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య అన్నారు. బుధవారం మేడారం అటవీ ప్రాంతాల్లో సుడిగాలికి టోర్నడో తరహాలో నేల కూలిన లక్షల భారీ వక్షాలను, కాంగ్రెస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్, మిగతా కాంగ్రెస్ శ్రేణులు, జిల్లా అటవీ శాఖ అధికారులతో కలిసి సందర్శించి, పరిశీలించారు. నష్టపోయిన అటవీ సంపద వివరాలను అడిగి తెలుసుకున్నారు. విపత్తు జరిగిన ప్రాంతాన్ని డ్రోన్ విజువల్స్ లను చూపిస్తూ జరిగిన నష్టాన్ని అధికారులు అడవి అభివద్ధి సంస్థ చైర్మన్ వీరయ్యకు వివరించారు. మొదట పోదెం వీరయ్య తాడ్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ ఇంటి వద్దకు చేరుకున్నారు. ములుగు జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వీరయ్యకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన సజన అనారోగ్యంతో ఉండగా ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ అభివద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ.. నష్టపోయిన అటవీ సంపద వివరాలను సీఎం రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్లి, అధికారులు సమర్పించిన నివేదికల ఆధారంగా కార్యాచరణ చేపడతామన్నారు. ఈ విపత్తు రాత్రి సమయంలో జరిగింది కానీ, పగటి సమయాల్లో జరిగితే రహదారి వెంట మేడారం వనదేవతల దర్శనానికి పోయి వచ్చే భక్తులు, బాటసారులకు గాని నష్టం వాటిల్లేదని వాపోయారు. విపత్తు నుండి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా కాపాడిన వనదేవతలు సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్నారు.



వనదేవతలను దర్శించుకున్న పోదెం వీరయ్య

కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మేడారంలోని వనదేవతలను పొదెం వీరయ్య దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు, మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ లచ్చు పటేల్‌లు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. అనంతరం పూజారులు ఎండోమెంట్ అధికారులు పోదెం వీరయ్య కు శాలువాలు కప్పి, ప్రసాదం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో రాజెంద్రం, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ లచ్చు పటేల్, మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాలి కన్నయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోళ్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క కుటుంబానికి అండగా కాంగ్రెస్

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల మరణించిన మతురాలు సమ్మక్క కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కర్లపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గాంధర్ల సమ్మక్క కుటుంబాన్ని పరామర్శించి రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ సమ్మక్క కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా తోడుగా ఉండి ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో తండా కృష్ణ, జాడి హనుమయ్య, గాంధర్ల బాబు, దుర్గం సమ్మయ్య, బాబు, గాంధర్ల చందర్‌రావు పాల్గొన్నారు.



ఎన్‌హెచ్‌ఆర్‌సి నూతన మండల కమిటీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు సమక్షంలో పూర్తి స్థాయి నూతన మండల కమిటీని బుధవారం మండల అధ్యక్షుడు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా దేవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ ఎలగందుల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా వంగరి ప్రభాకర్, సంయుక్త కార్యదర్శిగా కొండి రమేష్, అధికార ప్రతినిధిగా: ఎండి అక్బర్‌లను నియమిస్తూ పూర్తి మండల కార్యవర్గాన్ని ప్రకటించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ సంస్థ ప్రధాన ఉద్దేశాలను వారికి వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు రాజేందర్, జిల్లా ఎన్నికల ఇన్చార్జి, ములుగు పట్టణ అధ్యక్షులు కోడిపాక రవి, జిల్లా అధికార ప్రతినిధి తిప్పని కష్ణగౌడ్ పాల్గొన్నారు.



స్వచ్ఛత హీ సేవాలో చురుగ్గా పాల్గొనాలి

నవతెలంగాణ-పర్వతగిరి

షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ సూచించారు.మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో బుధవారం స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛత పైన అవగాహన కల్పించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.

చెరువు కట్టపై మరమ్మత్తులు

నవతెలంగాణ-నడికూడ



గత ఏడాది కురిసిన భారీ వర్షాలతో మండల కేంద్రంలో పెద్ద చెరువు కట్టపై గండిపడింది. దీనివల్ల ఆయకట్టు రైతులు సుమారు వంద మంది రైతులు నష్టపోతారని ఉద్దేశంతో మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు, పాలకవర్గం ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ కుమార్‌తో కట్టకు మరమ్మత్తులు చేయించారు. గత కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలకు మళ్ళీ కట్టపై గుంతలు ఏర్పడి రైతులకు ఇబ్బందులు పడుతుండడంతో గతంలో మరమ్మత్తులు చేసిన కాంట్రాక్టర్ కుమార్‌తో కట్టపై ఏర్పడిన గుంతలను గురువారం పూడ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిన్నరమని, ఇరిగేషన్ ఏఈ హారిక, కాంట్రాక్టర్ కుమార్ పాల్గొన్నారు.

భగీరథ నీరు... తాగేదెలా.?

నవతెలంగాణ-శాయంపేట



గత ప్రభుత్వం ఇంటింటికి శుద్ధమైన తాగునీరు అందించేందుకు రూపొందించిన మిషన్ భగీరథ పథకం అబాసు పాలవుతోంది. భగీరథనీరు ఆకుపచ్చ రంగులో వస్తుండడంతో ఈ నీరు ఎలా తాగాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు అనారోగ్యాల బారిన పడగా, కుళాయిల ద్వారా వచ్చే భగీరథ నీరు తాగినట్లయితే ఆరోగ్యాలు మరింత క్షీణించేఅవకాశం ఉందని మండిపడుతున్నారు. చలివాగు ప్రాజెక్ట్ నీటిని శుద్ధి చేయకుండానే భగీరథ నీరు సరఫరా చేస్తున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శాయంపేట గ్రామంలో కుళాయిల ద్వారా పంపింగ్ చేస్తున్న భగీరథ నీరు ఆకుపచ్చ రంగులో వస్తున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి స్పందించి నీటిని శుద్ధి చేశాకనే, కుళాయిల ద్వారా సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని కోరుతున్నారు.

ఎమ్మెల్యేకు వినతుల వెల్లువ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టుసింగారం గ్రామంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలని, అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యూత్ సభ్యులు చెన్నా రమేష్, పెంబర్తి వినయ్, రమేష్, భరత్ చంద్ర, సంపత్, రవితేజ, రవికుమార్, నరేష్, నవీన్‌లు బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన వారు తెలిపారు. మాందారిపేట స్టేజి వద్ద ఎస్సీ, బీసీ గహాల మీదుగా 11 కెవి విద్యుత్ వైర్లు వెళ్లాయని, వాటిని మరొకచోటికి మార్చాలని గతంలో విద్యుత్ ఏఈ, డిఈ లకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించిన పట్టించుకోలేదని, చాలాసార్లు విద్యుత్ ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడ్డారని, 11కెవి విద్యుత్ వైర్లను వేరొక చోటికి మార్చాలని నాయకులు తక్కల్ల సాంబయ్య, నిమ్మల రమేష్, కొమ్ముల భాస్కర్, బడుగుఅశోక్ వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

సింగరేణి సివిల్ ఇంజనీర్ ఫలితాల్లో
రాంచరణ్‌కు రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన పల్నాటి పద్మ-యుగంధర్ దంపతుల కుమారుడు పల్నాటి రామ్ చరణ్ సింగరేణి సివిల్ ఇంజనీర్ పరీక్ష ఫలితాల్లో స్టేట్ ఫస్ట్‌ర్యాంకు సాధించాడు. రామ్‌చరణ్ ఐఐటి బాంబేలో బీటెక్ సివిల్‌ఇంజనీరింగ్ పూర్తిచేశారు. సింగరేణి సివిల్ ఇంజనీర్ 18 ఉద్యోగాలకు జూలై 20న రాత పరీక్షల నిర్వహించింది. ఇటీవల విడుదల చేసిన ఫలితాలలో రామ్ చరణ్ మొదటి ర్యాంకు సాధించి సివిల్ ఇంజనీర్ ఉద్యోగాన్ని కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథలో ఇంజనీరింగ్ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షలలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా రామ్ చరణ్ ఉద్యోగం సాధించారు. రాబోయే రోజులలో సివిల్ లో విజయం సాధించడమే తన ఏకైక లక్ష్యమని రామ్‌చరణ్ తెలిపారు. సివిల్ ఇంజనీర్ ఫలితాలలో స్టేట్ మొదటి ర్యాంకు సాధించి ఉద్యోగం సాధించిన రామ్ చరణ్ ను, అతని తల్లిదండ్రులను స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

చెట్లను పెంచాలి పర్యావరణాన్ని పరిరక్షించాలి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి అంగన్వా డి కేంద్రం లో అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి నందిపాటి సంధ్య ఆధ్వర్యంలో గ్రీన్ డే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అచ్చ సుదర్శన్ పాల్గొని గ్రీన్ డే ఆవశ్యకతను తల్లులకు, తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్షవేని జ్యోతి, ఐఆర్పి రమేష్, ఆయాలు అరుణ, సుశీల, సరోజన తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-భీమదేవరపల్లి



రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే అరవింద్ సింగ్ దిష్టిబొమ్మను మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీని చంపినట్లే రాహుల్ గాంధీని చంపుతామని అరవింద్ సింగ్ బెదిరించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. బేషరతుగా అరవింద్ సింగ్ రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే బిజెపి ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జల రమేష్, చిదురాల స్వరూప, జక్కుల అనిల్, తాళ్లపల్లి కిరణ్, సుమన్, శ్రీకాంత్, రవీందర్, ప్రభాకర్, కర్ణాకర్, అజయ్, మహేందర్ పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ఎంపీ, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై మహారాష్ట్ర శాసనసభ్యులు సంజయ్ గైక్వాడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకొని అతన్ని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ రహదారిలోని మాందారిపేట వద్ద గల జాతీయ రహదారిపై కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సంజయ్ గైక్వాడ్ దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీపై సంజయ్ గైక్వాడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రప్రకాష్, మాజీ జడ్పిటిసి చల్లాచక్రపాణి, మండల నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, భాస్కర్, బాసని శాంత, కుమారస్వామి, ప్రపంచ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వారిపై కేసులు నమోదు సరికాదు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



చట్టం అధికార పార్టీకి చుట్టమా ఘర్షణలో గాయపడిన వారిపైనే కేసులు నమోదు చేయడం సబాబు కాదు అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గండ్ర మాట్లాడుతూ మండలం ప్రగతి సింగారం గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ కలిసి, ఊరంతా ఏకమై గణేష్ శోభాయాత్ర నిర్వహిస్తున్న తరుణంలో చోటు చేసుకున్న ఘర్షణలో గాయపడిన వారిపై, కొట్టిన వారిపై కేసులు నమోదుచేసి వారిని మీ ఇద్దరిపై కేసు అయింది కాబట్టి రాజీ కుదుర్చుకోవాలని పోలీస్ అధికారులు ఇచ్చిన ఉచిత సలహాలు చట్టం, పోలీసు అధికారులపై ప్రజలకు నమ్మకం లేకుండా చేస్తున్నాయన్నారు. న్యాయం చేయాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేయడం చాలా దౌర్భాగ్యం అన్నారు.మా కార్యకర్తలపై పెట్టిన కేసులను వెంటనే తీసివేయాలని కోరుతున్నాను.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి లక్ష్మారెడ్డి, పోతు రమణా రెడ్డి,కర్ర ఆదిరెడ్డి,అరికెల ప్రసాద్, మల్లయ్య, దూలం నాగరాజు, మదాసీ సతీష్, మునుకుంట్ల రవి,కొసరి రాజు వినుకొండ సురేందర్‌చారి, మోరే మహిందర్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ మాజీ అధ్యక్షులు,సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం భీమారంలోని శివాని జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో సీతారాం ఏచూరి సస్మరణ సభ నిర్వహించారు. అనంతరం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా డాక్టర్ పుల్లా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు యువకులు వారి ఆశయాల కోసం వారు కోరుకున్న ప్రజాస్వామ్యం కోసం విద్యార్థుల పేద ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్,మంద శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, సాయి, సందీప్,వినయ్, రాజ్ కుమార్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలి



- భవన నిర్మాణ రంగ కార్మిక జేఏసీ నాయకులు టీ.ఉప్పలయ్య

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మొండివైఖరి నశించాలని కలెక్టర్ ఆఫీసు ఎదుటధర్నాలో హనుమకొండ జిల్లా భవన నిర్మాణరంగ కార్మిక జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు టి.ఉప్పలయ్య, నాయిని రవి డిమాండ్ చేశారు. బుధవారం భవన నిర్మాణ రంగ కార్మిక జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షే మం కోసం బోర్డు పని చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టి. ఉప్పలయ్య, నాయిని రవి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు కార్మికులకు నేరుగా అందించాలని, భవన నిర్మాణ కార్మికుల కేంద్రచట్టం వలస కార్మికుల చట్టాలను రాష్ట్ర వేల్ఫేర్ బోర్డును రక్షించాలని అన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలని, బోర్డు నిధులు దుబారా కాకుండా ఖర్చుచేయాలి ఇతర శాఖలకు బోర్డు నిధులు మళ్లించరాదని అన్నారు. ప్రమాద మరణానికి రూ. 10లక్షలు,సహజ మరణానికి రూ. 5 లక్షలు దహన ఖర్చు ప్రసూతి వివాహ కానుకలను రూపాయలు 1లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు.కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్ పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, గృహవసతి, అడ్డాలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న వేలాది క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు పుల్ల భాస్కర్, యాకయ్య, బిఆర్టియు ఇంజాల మల్లేశం, తేలు సారంగపాణి, శివకుమార్, సిరికొండ బిక్షపతి, గంగరాజు, టిబిఎస్‌ఆర్కే కాకతీయ భవననిర్మాణ కార్మికులు మంజుల, పంతేర్ల కుమారస్వామి, నరసింహులు, టిఎన్టియుసి సంఘాలు పాల్గొన్నాయి.

ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి



ఓటర్లజాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీల వార్డులవారిగా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామపంచాయతీల ఓటర్ల జాబితా, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటర్ల జాబితా రూపకల్పనపై జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం వారు గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ నోటిఫికేషన్ జారీ చేసిన క్రమంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం మండల స్థాయిలో కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు.

ఈ సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల నోటిఫికేషన్, ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణ విషయమై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు హనుమకొండ, పరకాల ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 210గ్రామపంచా యతీలు ఉండగా వాటిలో 1986 వార్డులు ఉన్నాయన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల వారీగా మొత్తం ఓటర్లు 365828 ఉన్నారన్నారు. గ్రామపంచాయతీ ఓటర్ల తుది జాబితా ఈనెల 28వ తేదీన ప్రచురణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డిఎల్పిఓలు గంగాభవాని, షర్ఫుద్దీన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్యాంసుందర్, నిశాంత్, రజినీకాంత్, ఎండి.నేహాల్, ప్రవీణ్ కుమార్, మణి, లక్ష్మణ్, రవి, సయ్యద్ ఫైజుల్ల, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం

- మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి
- కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, కలెక్టర్ కార్యాలయం, ఆస్పత్రులలో మహిళలకు క్యాంటీన్ల నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల్లో ఏఏవై కమిటీ చైర్మన్‌ల నియామకం, మీ సేవ కేంద్రాల్లో మహిళలకు అవకాశాలను కల్పిస్తూ మొదటి ప్రాధాన్యత ఇచ్చారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కొత్తగట్టుసింగారంలో బుధవారం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి సౌజన్యంతో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్, కుట్టుమిషన్ల పంపిణీకి ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా రంగోలి ద్వారా ప్రజ్వల్ ఫార్మర్ కంపెనీ పనితీరును ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ అక్కల రమేష్ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని, స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. న్యాక్ ద్వారా రిప్రజెంటేషన్ చేస్తే 24 గంటల్లో భూపాలపల్లి నగరం నడిబొడ్డున ఎకరం భూమి కేటాయిస్తానని, ఆర్గనైజేషన్ విస్తృతంగా చేసి మహిళలకు 3,500 కొట్టుమిషన్ లు ఇచ్చే విధంగా చూడాలని అన్నారు. సాంకేతికత ఎరువులను తయారు చేయడంతో రోగ నివారణ, ఆరోగ్యంగా ఉండడం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించడం, పెస్టిసైడ్స్ తగ్గించి కాంపోసిట్ ఎరువులను వినియోగించుకునేలా రైతులను స్థానిక ప్రజా ప్రతినిధులు చైతన్యవంతులను చేయాలని సూచించారు.

సేంద్రియ ఎరువులు వినియోగించుకునేలా చూడాలన్నారు. గ్రామానికి చేసిన అభివృద్ధిని వివరించారు. అతి త్వరలో గ్రామానికి వాటర్ ప్లాంట్, దళిత కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తానని, ప్రభుత్వ పరంగా గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. భూపాలపల్లిలో కుట్టు మిషన్లు కమిషన్ల కోసంకొన్నారని, వాటిని అర్హులకు ఇవ్వకుండా అనర్హులకు కేటాయిస్తుండడంతో, వాటిని నిలిపివేశానని కుట్టుశిక్షణ తీసుకున్న వారికే ఇచ్చేలా చర్యలు తీసుకున్నానని అన్నారు. గత ప్రభుత్వం రూ. 7 లక్షల కోట్ల అప్పులతో ఉన్న రాష్ట్రాన్ని అప్పగించినా సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కడ సంక్షేమ పథకాలు నిలుపుదల చేయలేదని, ఏకకాలంలో రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేశామని, ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు అందరికీ రుణమాఫీ చేస్తామని అన్నారు. పాలకుడిలా కాకుండా సేవకుడిలా పనిచేస్తానన్నారు. అనంతరం 28 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిచంద్ర, ఏఓ, గ్రామ స్పెషల్ ఆఫీసర్ గంగాజమున, ప్రజ్వల్ కంపెనీ సీఈఓ రామ్మూర్తి, మేనేజర్ ఇన్నారెడ్డి, న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, కుకిడి నాగేశ్వరరావు, మారి క్షేత్ర సిబ్బంది కల్పన, భానుమతి, గౌస్, సునీల్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మెడికవర్ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ ధర్నా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మతికి కారణమైన మెడికవర్ హస్పటల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి మాట్లాడారు. వరంగల్ జిల్లా పర్వతగిరికి చెందిన సుశీల అనే మహిళ గత సోమవారం కాలికి ఇన్ఫెక్షన్ అయిందని హాస్పిటల్లో వైద్యం కోసం వస్తే పరీక్షలు నిర్వహించిన వైద్యులు, కిడ్నీలో రాళ్లు ఉన్నాయని వాటిని తొలగించడం కోసం ఆపరేషన్ చేయాలని అందుకోసం ఫీజులో రాయితీ కల్పిస్తామని, పేషెంట్ తరపున బంధువులకి మాటలు చెప్పి, రూ. 2.10 లక్షలు కట్టించుకుని రెండు ఆపరేషన్లు చేయగా అందులో ఒక ఆపరేషన్ విఫలం కావడంతో మహిళా మరణించిందన్నారు. చనిపోయిన పేషెంట్‌కు వైద్యం నిర్వహిస్తూ కనీసం బంధువులను కూడా చూడనీయకుండా, మోసం చేసిన యజమాన్యమే మహిళ మృతికి కారణమని ఆరోపించారు. దానికి హాస్పటల్ యజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వైద్యం పేరుతో లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు హాస్పిటల్, యజమాన్యాలకు ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేకుండా పోయిందని, బతకాలని ఆశతో హాస్పిటల్‌కు వస్తే శవాలుగా ఇంటికి పంపిస్తున్నారని అన్నారు. ప్రైవేటు హాస్పిటల్లో జరుగుతున్న మరణాలపై జిల్లా వైద్య అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇప్పటికీ అనేక హాస్పటల్లో మరణాలు జరుగుతున్న ఒక హాస్పటల్‌కెళ్లి సందర్శించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేటు హాస్పిటల్స్‌పై చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి డి.సాంబమూర్తి, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, అనీల్,మహేష్, కుమార్ ,రాజేష్, అరుణ్ పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి రూ.1లక్ష ఆర్థిక చేయూత

నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని కరుణపురంకు చెందిన సిక ప్రశాంత్ (34) ఇటీవల గుండె పోటుతో మరణించగా వారి కుటుంబానికి 2005-06 బ్యాచ్ చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితులు ప్రశాంత్ కుమార్తె పేరుతో రూ. 1 లక్ష పోస్టాఫీసులో ఎఫ్‌డీ చేసి వారి ఊదర స్వభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆర్థిక సహాయం విషయంలో ఉన్నత చదువుల ఖర్చుల విషయాలను వారి కుటుంబానికి అన్నివేళలా అందు బాటులో ఉంటామని హామీ ఇచ్చారు. బుధవారం జ్ఞాపక కార్డ కూడికలో ఈ ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.



పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-ధర్మసాగర్



పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, నేటి బాలలే రేపటి పౌరులని రాష్ట్ర ఇమేజినేషన్ అబ్జర్వర్ డేవిడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన వారి బృందంతో పరిశీలించి మాట్లాడారు. మాత శిశువుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అందులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయ్యి శిశు మరణాలను అరికట్టేందుకు కావలసిన చర్యలు చేపట్టాలని సూచించారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి ఏడాది వరకు వారి ఆరోగ్యంగా ఉండేందుకు టీకాలను సరియైన సమయంలో వేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో పౌష్టికాహార లోపంతో బాలబాలికలు ఉండకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పిల్లల అభ్యున్నతికి పనిచేసే విధంగా సిబ్బంది పనిచేయాలని అందుకు తగినట్లుగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని విధానాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ గోపీనాథ్, సిబ్బంది ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

మహేష్‌గౌడ్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ వరంగల్ పర్యటన సందర్భంగా ఆయనను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెలపల్లి తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ బండ చంటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూలీల పట్ల మొండి వైఖరి విడనాడాలి

- డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా ఉపాధి హామీ కూలీలైన హక్కు దారులకు పనులు కల్పించకుండా, పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా పని హక్కులను,చట్టాన్ని ఉల్లంఘిస్తుందని, ప్రధాన మంత్రి నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలోని 2.75 కోట్ల మంది ఉపాధి కూలీలు ముఖ్యంగా దళిత, ఆదివాసి, ఒంటరి మహిళలు ఆకలితో అలమటిస్తూ వలస బాట పడుతున్నారని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కేంద్ర సర్కారుపై మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య,వివక్షత విడనాడి బెంగాల్ రాష్ట్ర ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని దేశ ప్రధానమంత్రికి దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో హనుమకొండ లో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్రసంపూర్ణ, జిల్లా కార్యదర్శి మేకల అనిత, ఎడ్ల కొమల, విజయ, పుల్యాల మంజుల, సరిత, సుజాత, రజిత, పుష్పలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని చింతలపల్లి గ్రామంలో హింగె అశోక్, సూరారంలో వేముల రవి, ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని బుధవారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ పరామర్శించి మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్‌చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు తంగడ మహేందర్, నగేష్, సాతురి చంద్రమౌళి, నాయకులు ఉన్నారు.

మృతుడి కుటుంబాన్ని అండగా ఉంటా

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని కటాక్షపూర్‌లో ఇటీవల మృతి చెందిన దద్దు మల్లమ్మ కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శీరంశెట్టి సుమన్, శ్రీనివాస్, రమేష్, రవి, యుగేందర్, తిరుపతి, సురేష్‌లు పరామర్శించి వారికి బియ్యం ఆర్థిక సాయం అందించారు. అలాగే బీఆర్ఎస్ జిల్లా నాయకులు దుంపల పల్లి బుచ్చిరెడ్డి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాన్ని పరామర్శించి మల్లమ్మ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

తహశీల్దార్ ను కలిసిన యూత్ నాయకులు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గంగిరేణిగూడెం గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పోతు సునీల్ బుధవారం శాయంపేట తహసిల్దార్ గా ఇటీవల బాధ్యతల స్వీకరించిన కల్వల సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తరాల తిరుపతి, గండి కౌశిక్ పాల్గొన్నారు.

యు డైస్ ఆధారంగానే నిధుల కేటాయింపు

నవతెలంగాణ-హసన్‌పర్తి



పాఠశాల వనరులు,మౌలిక వసతులను, యుడైస్ లో ఉపాధ్యాయులు ఖచ్చితత్వంతో నమోదు చేయాలని ఎంఈవో రవీందర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో యుడైస్‌పై మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల హెచ్ఎంలకు అవగాహనసదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ యు డైస్ ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కేటాయింపుతో పాటు, ఉపాధ్యాయుల పోస్టు మంజూరు చేస్తాయని తెలిపారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య, డ్రాప్‌అవుట్ రేట్, ఉపాధ్యాయుల సంఖ్యను ఫార్మాట్‌లో నమోదు చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్యమేరకు మరుగుదొడ్లు, భవనాలు, కిచెన్‌షెడ్ ఉన్నాయా.. లేవా అనే వివరాలు అందించాలని కోరారు. విద్యుత్తు, నీటి సరఫరా, తదతర మౌలిక సదుపాయాల సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి అనుమతి లేకుండా గైర్హాజరైన ప్రధానోపాధ్యాయులకు మెమోలు జారీ చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు రమేష్, నాగరాజు, రజని, రాజు లతో పాటు, ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుమలలో అఖండ హరినామ సంకీర్తన

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నేరేడుపల్లి శ్రీవెంకటేశ్వర భజనమండలి సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానంలో బుధవారంభజన కార్యక్రమాలు నిర్వహించారు. భజన మండలి సభ్యులు తిరుమలలోని మాడవీధుల్లో అఖండ హరినామ సంకీర్తన చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు మోత్కూరి భాస్కర్, దామెర భాగ్య, పెండ్యాల పూలమ్మ, లక్ష్మి, లలిత, పూలమ్మ, దామెర వనమ్మ, వర్షం స్వప్న, మంద సూరమ్మ, కొయ్యడ పూలమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
గురువారం సెప్టెంబర్ 19, 2024 www.navatelangana.com

భూమిపై నిజమైన హక్కుదారులం మేమే

విలేకరుల సమావేశంలో అజ్మీర రమేష్-జ్యోతినాయక్ దంపతులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



1995లో 75 సర్వే నెంబర్లు మూడెకరాల భూమి మేము మామామ కొనుగోలు చేశా మని, అప్పటినుండి కాస్తు చేస్తున్నామని అన్ని హ క్కులు మా వద్ద ఉన్నాయని మాకు న్యాయం చేయాలని అజ్మీర జ్యోతి-రమేష్ దంపతులు వేడు కుంటున్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్ లో బాధితులు విలేకరుల సమావేశంలో తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు పుల్లూరు రామయ్యపల్లెకు చెందిన మామామ బద్రినాయక్ కొంపెల్లి తండాకు చెందిన నరస య్యానాయక్ వద్ద మూడెకరాల భూమిని 1995లో తీసుకోవడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు కాస్తు చేస్తూ ఉన్నామని, భూపాలపల్లి మండలం కొంపెల్లితండాకు చెందిన మేము కొనుగోలు చేసిన నరసయ్య నాయక్ కొడుకు వాలునాయక్ దౌర్జన్యం చేస్తూ భూమి మాదే అని గొడవలకు దిగుతున్నాడని, పలుమార్లు తిడుతూకొడుతూ గొడవలు చేస్తూ మమ్ములను హింసలకు గురి చేస్తున్నాడని ఆదంపతులు ఆరోపించారు. కోర్టులో కేసు వేస్తే ఇంజక్షన్ డిగ్రీ ఆర్డర్ తమకే వచ్చిందని పోలీస్‌స్టేషన్ పరిధిలో కూడా పంచాయతీ అయిందని, భూమి చుట్టుపక్కల రైతులను విచారణ చేసి అది అజ్మీర రమేష్ జ్యోతిలదేనని పోలీసులు తేల్చి చెప్పారని తెలిపారు. 2018 నుండి గుగులోతు వాలునాయక్ ఇవన్ని ఏమి పట్టించుకోకుండా పలుమార్లు గొడవ చేస్తూ పత్తి పంటను ధ్వంసం చేశాడని వివరించారు. పోలీస్ స్టేషన్‌కి వెళ్తే విచారణ చేసి ల్యాండ్ మీదికి వెళ్ళకూడదని పోలీసులు వాలునాయక్‌కు చెప్పారని పోలీస్ స్టేషన్ పరిధిలో సరే అని మా భూమి పైకి వచ్చి కత్తులతో బెదిరిస్తూ ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈభూమి విషయంలో ఓ రాజకీయ నాయకుడి ప్రమేయం ఉందని, తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, మా భూమి విషయంలో అతనికి ఎలాంటి సంబంధం లేదని, తన నుండి మా భూమిని కాపాడి మాకు న్యాయం చేయాలని దంపతులు వేడుకున్నారు.

మేదరి కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలి..

సంక్షేమ పథకాల్లో మేదరులకు ప్రాధాన్యత కల్పించాలి..

మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీ

ఘనంగా ప్రపంచ వెదురు బొంగుల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



మేదరి కులస్థులు అన్నిరంగాల్లో రాణించాలంటే ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మేదరి కుల సులకు అధిక ప్రాధాన్యత కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గైని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీలు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో ప్రపంచ వెదురు బొంగుల దినోత్సవ వేడుకలను, మేదరి కులస్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేదరి కులస్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లాకేంద్రంలో వెదురు కంకకు టెంకాయలు కొట్టి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు. జిల్లా ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మేదరులు ఐక్యతతో ఉండి హక్కుల సాధనకు పాటుపడాలన్నారు. అందుకుగాను అన్ని మండలాల నాయకత్వం సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ఈప్రాంతంలో వెదురు కులవృత్తిపై ఆధారపడి జీవించే వారు చాలా మంది ఉన్నారని, వారి జీవితాలు దుర్భర స్థితిలో ఉన్నాయని తెలిపారు. వారిని ప్రభుత్వం గుర్తించి చేయూతనివ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పాడి రాజయ్య , జిల్లా ముఖ్య సలహాదారులు కూచనపల్లి రాజయ్య , జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య జిల్లా లీగల్ అడ్వయిజర్ రేపాల సంతోష్‌కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి శేర్ల రమేష్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేపాల వేణుగోపాల్, చింత రాజు, మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాల వెంకటమ్మ , జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పాడి సరోజన, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలివేరు శ్రీధర్ , కాటారం మండల ప్రధాన కార్యదర్శి మధిర రమేష్, కోశాధికారి రేపాల రాజేశ్వర్, భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి మన్న సంపత్, కోశాధికారి పట్నూరి శేఖర్ బాబు, మలహర్‌రావు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రేపాల రమేష్, రేపాల రాజశేఖర్, రేపాల సారయ్య, గణపురం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద ప్రసాద్, కూచనపల్లి శ్రీధర్, నాయకులు, మేదరి కులస్థులు ఏకుల రాజయ్య, ధీకొండ కర్ణసాగర్, మధిర వెంకటేశ్వర్లు, కొంటు లింగయ్య, మహిళా నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

తన్వీంధర్‌సింగ్‌పై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్

అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తన్వీంధర్ సింగ్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

తన్వీంధర్ సింగ్‌పై బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ తెలిపారు ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, లోకసభ ప్రతిపక్ష నాయకుడు ఎంపీ రాహుల్ గాంధీపై బిజెపి తన్వీందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం వద్ద తన్వీంధర్ సింగ్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా ఇస్లావత్ దేవన్ మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఢిల్లీ బీజేపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే తన్వీంధర్‌సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నా యన్నారు. ప్రధాన మంత్రి మోడీ, హోంశాఖామంత్రి అమితాషాలు తక్షణమే స్పందించి తన్వీంధర్‌సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిఎడల దేశవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, పిప్పాల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, బుర్ర కొమురయ్య సాంబమూర్తి, విన్నపురెడ్డి మహేష్‌రెడ్డి, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పొనగంటి శ్రీనివాస్, కంచర్ల సదానందం, రమణాచారి, హఫీజ్, గోమాస భూమయ్య, బైరెడ్డి లక్ష్మారెడ్డి, నాగపురి సమ్మయ్య, రేళ్ళ కుమార్, పెట్రోల్ శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ఐద్వా రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రీతి బుధవారంఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ శిక్షణ తరగతులకు రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, ఉమ్మడి జిల్లాల కార్యదర్శి నలిగంటి రత్నమాలలు మతం, మహిళలపై ప్రభావాలు ప్రత్యేక తరగతులు బోధిస్తారని, మహిళ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

లక్ష్మారెడ్డిపల్లిలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-గణపురం



మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం కేకేఎంఎస్ ప్రసాద్ ఆ స్మృతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. సుమారు 300 మందికి పైగా నేత్ర, షుగర్, ఈసీజీ, బ్లడ్ శాంపిల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మారెడ్డిపల్లిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయడం అభినం దనీయమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి, ఎక్కటి శ్యామలరెడ్డి, ఎడెల్లి మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మొలుగురి రాజు, వీరమల్ల వీరారెడ్డి, మామిడాల విజయ్, శరత్, మేడిపల్లి, సతీష్‌గౌడ్, గొర్రె సరిత సుధాకర్‌రెడ్డి, పెంచాలా నరసయ్య, గడ్డంరాజశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలియజేయాలి

ఈనెల 14 నుండి 21వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ

కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రామపంచాయతీ ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయ సమావేశపు హాల్‌లో గ్రామ పంచాయతీ ఓటరు జాభితాలో అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పన, నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు తదితర అంశాలపై గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శాసనసభ ఎన్నికల ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని గ్రామపంచాయతీ ఓటరు జాబితా ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలో 240 గ్రామపంచాయతీలున్నాయని వాటి పరిధిలో 2044 వార్డులు ఉన్నట్లు తెలిపారు. 240 గ్రామ. పంచాయతీల పరిధిలో పురుషులు142217 మంది, మహిళలు 148432 మంది, ఇతరులు 14 మంది మొత్తం 290663 మంది గ్రామ పంచాయతీ ఓటరులున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్ర



కారం జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించామని, 19న మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పార్టీల ప్రతి నిధులు మండల, గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి తమ ఓటు ఉన్నదో లేదో పరిశీలన చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు తమ ఓటు లేదని, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారిందని, ఒక వార్డు నుంచి మరొక వార్డుకు మారిందని, ఓటరు జాబితాలో తప్పులున్నాయని ఆందోళన పడకుండా ముందుగానే తమ ఓటును పరిశీలించుకుని అభ్యంతరాలుంటే తెలియచేయాలని ఆయన తెలిపారు. ఈనెల 14 నుంచి 21 వరకు ఓటరు జాబితాలపై అభ్యంతరాలు స్వీకరిస్తామని అట్టి అభ్యంతరాలపై జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో కార్యదర్శులు, ఎంపీఓలు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ఈనెల 26న తుది నివేదిక సమర్పిస్తారన్నారు. సెప్టెంబర్ 28వ తేదీన ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని, తరువాత ఎలాంటి మార్పులు చేర్పులకు అవకాశం ఉండదని పేర్కొన్నారు. మండల, గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజలు ఇట్టి ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలని ఆయన సూచించారు. ఓటరు జాబితాలో మార్పులుచేర్పులకు మంథని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి, భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో భూపాలపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్డీవోకు దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యం..





ఎమ్మెల్యే జీఎస్ఆర్

కొత్తపల్లిగోరి మండలంలో ఎమ్మార్వో, ఎంపీడీవో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-రేగొండ

నియోజకవర్గ సమగ్రాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గలోని కొత్తమండలం అయిన కొత్తపల్లిగోరిలో రూ.3కోట్ల20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఎమ్మార్వో, ఎంపీడీవో భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే లక్ష్యంగా పనిచే స్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కొత్తగా ఏర్పాటు అయిన కొత్తపల్లిగోరి మండ లాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈమం డలంలోని కొత్తపల్లిగోరి, జమ్‌షెడ్ బేగ్‌పేట, సుల్తాన్‌పూర్, నిజాంపల్లి, కొత్తపల్లి, కోనరావుపేట గ్రామాల్లో సులేమాన్ గోరిసాహెబ్ భూములకు పట్టాలు కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపుతానన్నారు. అదేవిధంగా రూ.8 కోట్లతో పాండవుల గుట్టలను, బుగులోని గుట్టలను అభివృద్ధి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పాండవుల గుట్ట పర్యటనకుకు వచ్చినప్పుడు కోరినట్లు తెలిపారు. మంత్రి సాను కూలంగా స్పందించారని, అట్టి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలి పారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆరు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు. మన ఇలవేల్పు అయినా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొడవటంచ ఆలయ అభివృద్ధికి రూ.12 కోట్ల 15 లక్షల నిధులను మంజూరు చేసినట్లు త్వరలోనే పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. రానున్న రోజుల్లో గ్రామ సభల ద్వారా, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఆరోగ్య హెల్త్ కార్డులను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ దిలీప్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్‌రావు, స్పెషల్ ఆఫీసర్ రాములు, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో రాంప్రసాద్, తాహసిల్దార్ వీరభద్రం, కోటంచ ఆలయచైర్మన్ భిక్షపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరసయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, నాయకులు సుదనబోయిన ఓంప్రకాష్, పున్నం రవి, కొలెపాక సాంబయ్య, బోట్ల థామస్, పత్తి తిరుపతి, మేకల భిక్షపతి, మైస భిక్షపతి, రాజయ్య, విష్ణు, ప్రభాకర్, బ్రహ్మం, రవి, రాజు, శంకర్, వినోద్, సాబీర్, నిమ్మల రాజు, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి..



కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్/మల్హర్

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. బుధవారం మహాముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, డ్రగ్ స్టోర్, వాక్సిన్లు భద్రపరచు గది, ఫ్రిజ్, రక్త పరీక్షలు నిర్వహించు గదిని, ఓపి రిజిష్టర్‌లను పరిశీలించారు. డెంగీ వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి వ్యాధులతో బాధపడే వారు వైద్య సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని డెంగీ కేసులు నమోదయ్యాయని వైద్యులను అడుగగా ఒకటి వచ్చినట్లు తెలిపారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న వ్యాధి గ్రస్థులతో మాట్లాడి సమస్యలు, వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. వైరల్ జ్వరాలతో వైద్య సేవలకు వస్తున్న వారి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలకు ఆసుపత్రికి వచ్చే ప్రజలను మన అతిధులుగా భావించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి విష జ్వరాల బారిన పడిన రోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రభలిన ప్రాంతాలలో జ్వర సర్వే నిర్వహించాలని తెలిపారు. పాము, కుక్క కాటు తదితర వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్యులు సుధీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్టేట్ లెవెల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంజేపీ విద్యార్థి ఎంపిక

అరవింద్‌ను అభినందించిన ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-రేగొండ

జయశంకర్ భూపా లపల్లి జిల్లాలో జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు ఇటీవల నిర్వహించగా అందులో రేగొ ండ కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురు కులంలో 9వ తరగతి చదువుతున్న కె.అరవింద్ అనే విద్యార్థి 14 సంవత్సరాల విభాగంలో స్టేట్ లెవెల్ అథ్లెటిక్స్ పోటీలకుకు ఎంపికయ్యాడు. ఈ స్టేట్ లెవెల్ పోటీలు ఈనెల 19, 20 తేదీలలో ఉస్మానియా క్యాంపస్‌లో జరగబోయే పోటీలో పాల్గొంటాడు. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే ఆర్సిఓ రాజకుమార్ శుక్రవారం గురు కులంలోని అరవింద్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపాల్ అలుబోజు వెంకటేశ్వర్లు, వైస్‌ప్రిన్సిపాల్ చేను రాజే ందర్ వ్యాయామ ఉపాధ్యాయుడు మామిడి విజయ్ ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా పోషణ మాసం

ప్రైమరీవిద్య పోషకాహారంపై అవగాహన..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని ప్రాజెక్టు పరిధిలో గల సూరారం సెక్టార్ కృష్ణారావుపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసాన్ని సీడీపీవో రాధిక, సూపర్‌వైజర్ రమాదేవి ఆదేశాల మేరకు బుధవారం. అంగన్‌వాడీ టీచర్ బి.సమ్మక్క పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పోషమాసం కార్యక్రమంలో భాగంగా ప్రైమరీ విద్యపై చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా భావవ్యక్తీకరణ హావాభావాలతో విద్యనందించే విధంగా పూర్వ పట్టణ, పూర్వ లిఖిత నైపుణ్యాలను వివరించారు. పోషకాహారంతో గర్భిణీలు బాలింతలు ఆరోగ్యంతో పాటు చిన్నారుల్లో ఆరోగ్యకరమైన ఎదుగుదల ఉంటుందని రక్తహీనత, తక్కువ బరువు రుగ్మతలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం తల్లులు పిల్లలతో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వంటేరు సతీష్, ఆశా వర్కర్ సప్న, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో.. పోషణ అభియాన్

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని ఆన్‌సాన్ పల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం సందర్భంగా తల్లులకు పిల్లల పోషణం, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ రమా మాట్లాడారు. ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణులకు సూచించారు. పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆరు నెలలు ఉన్న పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన భోజనం అందించాలి

కలెక్టర్ రాహుల్‌శర్మ

మహాముత్తారం మోడల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం మహాముత్తారం మండలంలోని మోడల్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. భోజనం, కూరలను పరిశీలించారు. ఆకుకూర పప్పు, గుడ్డు వడ్డిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నిర్వహించనున్న ఈకళాశాలలో 302 మంది నుండి 9 వరకు, 97 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. 272 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ తెలుపగా గైర్హాజరు చాలా మంది ఉన్నారని ఏదేని ఆరోగ్య సమస్యలున్నాయా అడిగి తెలుసుకున్నారు. భూపాలపల్లి నుంచి విద్యార్థులు వస్తుంటారని బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల తరచూ గైర్హాజరు అవు తున్నారని, బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని చాలా రోజులు నుండి పెండింగ్‌లో ఉన్నాయని తెలుపగా డీఈవోతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ అహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఎలు పీఆర్‌సీని ప్రకటించాలి

టీఆర్‌టీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అన్ని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం ముమ్మరంగా ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ డీఏ లను విడుదల చేయాలని, దసరా కానుకగా పీఆర్‌సీని ప్రకటించాలని, 317 జీవో బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికుల నియామకానికి స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల న్నింటిని పరిష్కరించి ప్రజా ప్రభుత్వం అనే పేరు నిలబెట్టుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెండెం మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కూచనపల్లి రవీందర్, రాష్ట్ర కార్యదర్శి నలుమాసుల రఘుకుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నామని శంకర్, మండల బాధ్యులు బోయిని సతీష్, గొర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
4
జనగామ
గురువారం | సెప్టెంబర్ 19, 2024 | www.navatelangana.com

గురుకులాల పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి

- టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు



నవతెలంగాణ-జనగామ

గురుకుల పాఠశాలల పనివేళలనువిద్యార్థులకు ఉపాధ్యాయులకు ఒత్తిడి లే కుండా శాస్త్రీయంగా నిర్వహించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్‌రావు, ఆకుల శ్రీనివాస్‌రావులు డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ గురుకుల జేఏసీ దశలవారి నిరసనలో భాగంగా మంగళవారం మండలంలోని పెంబర్తి ఎంజేపీటీ బీసీ గురుకులం బాలుర, బాలికల పాఠశాలల్లో, జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలుర పాఠశాల లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలల పనివేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలన్నారు. విద్యార్థులు సక్రమంగా చదివేలా, ఉపాధ్యాయులు వత్తిడి లేకుండా పనిచేసేటట్లు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై మానసిక వత్తిడి, పౌష్టికాహారలోపం, శారీరక వ్యాయామంలోపం వివిధ మానసిక రుగ్మతలకు దారితీసి ఆత్మహత్యలకు కారణమవుతున్నాయని ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ, ప్రిన్సిపాల్స్ చంద్రమౌళి, అనిత, శ్రీనివాసరావు, నర్సింహులుగౌడ్, నాగేశ్వర్ రావు, కిషన్ వేణుమాధవ్ రావు, కృష్ణ, అర్పిత, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మభిక్షం



నవతెలంగాణ-నర్మెట్ట

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి అన్నారు నర్మెట్ట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కళాశాల కమిటీలో ధర్మభిక్షం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు స్కాలర్షిప్స్‌ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు ఇక్కడ ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు టాయిలెట్స్ లేవని, ప్రహరీ గోడ లేదని విద్యార్థులు అనేక బాధలో ఉన్నారని అన్నారు జిల్లా కలెక్టర్ గారు మరియు స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు తమ ప్రత్యేక నిధుల నుండి మంజూరు చేసి సమస్య పరిష్కారం చూపాలని కోరారు. అంతేకాకుండా జనగామ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్ఎంహెచ్ కాలేజ్ హాస్టల్స్‌కి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంతభవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు వారికి వెంటనే పక్క భవనాలు నిర్మించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా కూడా ఇప్పటి వరకు విద్యశాఖ మంత్రి లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్రంలో విద్యశాఖ మంత్రిని నియమించాలి అన్నారు.

ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున విద్యార్థులు రోడ్ల మీదికి వచ్చి ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యకన్నా రాథోడ్, అఖిల, ముకేష్, శ్రీజ, హారిక, ప్రవీణ్, వేణు, రిషి, దీప్తి, అక్షయ తదితరులు పాల్గొన్నారు

అథ్లెటిక్స్ పోటీలకు గాయత్రి ఎంపిక

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పాలకుర్తి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ధారావత్ గాయత్రి ఎంపికైందని హెచ్ఎం పాయం శోభారాణి తెలిపారు. బుధవారం హెచ్ఎం మాట్లాడుతూ ఈనెల 11న జనగామలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న గాయత్రి ప్రతిభను కనబరచడంతో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైందని తెలిపారు. ఈనెల 19న హైదరాబాదులో జరిగే అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదిగి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గాయత్రిని, పిడి మామిండ్ల సోమల్లును హెచ్ఎం, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాంనాయక్, బైకాని వెంకటయ్య, మాలతి, అశోక్, అన్నావజ్జుల నరసింహమూర్తిలు అభినందించారు.

మైనార్టీలకు వృత్తి శిక్షణ, ఉపాధికి దరఖాస్తులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అర్హులైన మైనారిటీల కొరకు వివిధరంగాల్లో ఐటి, ఎడ్యుకేషన్, హెల్త్, అకౌంటింగ్, కన్స్ట్రక్షన్,వెటర్నరీ, డైరీ,ఫ్యాషన్‌డిజైనింగ్, బ్యుటీషియన్, హార్టీకల్చర్, టూరిజం, హాస్పిటాలిటీ, డ్రైవింగ్, ఎలక్ట్రానిక్స్, సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ వృత్తి శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పన కొరకు వత్తి శిక్షణ సంస్థలను (ట్రైనింగ్ పార్ట్ నర్లు)గా నియమించుడానికి ప్రభుత్వ, ప్రైవేట్ వృత్తి శిక్షణ సంస్థల నుండి రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్‌కార్పొరేషన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఎండబ్ల్యూ బి.రవీందర్ బుధవారం తెలిపారు. ఈ వృత్తి శిక్షణ సంస్థలు జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థటాస్క్/ మెప్మా/బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ తో అనుసంధానమై ఉండాలని, స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ తో గుర్తింపు పొంది ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన వత్తి శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను వీసి, మేనేజింగ్ డైరెక్టర్, టీజీఎంఫ్సీ, హెడ్ ఆఫీస్, 5 ఫ్లోర్, హజ్ హౌస్, రాజాక్ మంజిల్, నాంపల్లి , హైదరాబాద్ కార్యాలయంలో అక్టోబర్ 4న సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు కలెక్టరేట్లోని ఫస్ట్ ఫ్లోర్ లో రూమ్ నెంబర్ 25 మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రంలోచిన్నారులకు అన్నప్రాసన

నవతెలంగాణ-లింగాలఘణపురం

పోషణ మాసం వార్షికోత్సవం భాగంగా మండల కేంద్రంలో ని బుధవారం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. ఎంపీ డీవో జలంధర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు పోషకాలు కలిగిన ఆహార పదార్థాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఐసి డేస్ సూపర్వైజర్ లు హంసమ్మ, పుష్ప అంగన్వాడి టీచర్లు రాణి, ఇందిరా, విజయలక్ష్మి, సావిత్రి, ఆశవర్కు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు నిరంతరం చేపట్టాలి : అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల కేంద్రంలో స్వచ్ఛతా హిసేవ- 2024 కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లోని పిల్లలతో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. విద్యార్థిని విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వభావ స్వచ్ఛత - సంస్కార స్వచ్ఛత లను పక్షోత్సవాలుగా చేపడుతున్నందున గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టి అవగాహన కల్పించాలన్నారు. పాఠశాల పిల్లలకు స్వచ్ఛతాహి కార్యక్రమాలపై వ్యాసరచన, చిత్రలేఖనంతో పాటు వక్తత్వ పోటీలను నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో దేవేందర్, ఎంపిఓ మాలతి, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు, దేవేందర్, పంచాయతీ సెక్రటరీ భాగ్య , ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు డ్రాఫ్ట్ జాబితాలో అభ్యంతరాలు తెలపాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గ్రామ పంచాయతీల్లోని వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన ఈ జాబితాలో అభ్యం తరాలు ఉంటే తెలియజేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్‌హాల్ లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 283 గ్రామ పంచాయతీ పరిధిలో 2576 వార్డులు ఉన్నాయని, ఇందులో భాగంగా 2,02,981 పురుష ఓటర్లు ఉండగా, 2,06,573 మహిళా ఓటర్లు కాగా, ఇతరులు నలుగురితో కలిపి మొత్తం 4,09,558 మంది ఓటర్లు నమోదై ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో మొత్తం పోలింగ్ కేంద్రాలు 2576 కాగా, బ్యాలెట్ బాక్సులు 2041 ఉన్నాయని, పోలింగ్ సిబ్బంది మొత్తం 5669 మంది ఉన్నారని తెలిపారు. అలాగే ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతాయన్నారు. దీనిలో భాగంగా మొదటి దశలో జనగామ నియోజకవర్గంలో నర్మేట, తరిగొప్పుల, బచ్చన్నపేట, జనగామ, లింగాలఘనపురం మండలాలు ఉండగా, వాటిలో మొత్తం 100 గ్రామ పంచాయతీల వారీగా పురుష ఓటర్లు 69025 కాగా, మహిళా ఓటర్లు 70572, ఇతరులు ఒకరుగా మొత్తం 139598 ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు 906 ఉన్నాయన్నారు. 2వదశలో పాలకుర్తి నియోజకవర్గంలో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాలు ఉండగా, వాటిలో మొత్తం 91గ్రామ పంచాయతీల వారిగా పురుష ఓటర్లు 57979 కాగా, మహిళా ఓటర్లు 58514, ఇతరులు ఇద్దరుగా మొత్తం 116495 ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు 800 గా ఉన్నాయన్నారు.

3వదశలో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో చిల్పూర్, ఘన్‌పూర్ (స్టేషన్), రఘునాథపల్లి, జఫర్‌గడ్ మండలాలు ఉండగా, వాటిలో మొత్తం 92 గ్రామ పంచాయతీల వారీగా పురుష ఓటర్లు 75977 కాగా, మహిళా ఓటర్లు 77488, ఇతరులు ఒకరుగా మొత్తం 153466 ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు 870గా ఉన్నాయని వివరించారు. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల తరువాత మండలాల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు జరగవచ్చని తెలిపారు. ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించామని , వాటిని పరిశీలించి, వాటిలో అభ్యంతరాలను తెలియజేయాలని, తద్వారా ఓటర్ల వివరాల్లో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే చేయవచ్చని, ఇంతకుముందు అసెంబ్లీ, పార్లమెంట్, ఎంఎల్సీ ఎన్నికల వలె ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఓటర్ల జాబితాపై 14నుంచి 21 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, 26వ తేదీ లోపు మార్పులు, చేర్పులు, తొలగింపులు చేపట్టి, 28వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీపీవో స్వరూప, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి.భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి రావెలరవి, భాజపా ప్రతినిధి ఏ.విజయ భాస్కర్, సీపీఎం పార్టీ ప్రతినిధి జోగు ప్రకాష్, బీఎస్పీ ప్రతినిధి ఎం.చంద్రశేఖర్, టీడీపీ ప్రతినిధి రామిని హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన పేరిట అమరులను మరిచిన కలెక్టర్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

బాంచను బతుకులు మాకొద్దు వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకార్లతో నిలబడి కలబడి ప్రాణాలర్పించిన అమరవీరులను, వారి కుటుంబాలను జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్ విస్మరించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనుకరెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కనుక రెడ్డి పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 17న ప్రజాపాలన పేరిట స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో వీర తెలంగాణ అమరవీరులకు సముచిత స్థానం లభించలేదన్నారు. గతంలో సెప్టెంబర్ 17వ తేదీన నిర్వహించిన పలు కార్యక్రమాలలో వీర తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ వారి కుటుంబ సభ్యులను సన్మానించి వారి కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకునే పరిస్థితి ఉండేదన్నారు. కానీ మంగళవారం స్థానిక కలెక్టరేట్లో అధికారికంగా కలెక్టర్ నిర్వహించిన కార్యక్రమంలో వారిని విస్మరించినట్టుగా స్పష్టమవుతుందన్నారు. కడవెండి, సీతారాంపురం, ధర్మాపురం, నిర్మల తదితర అనేక గ్రామాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన అమరుల కుటుంబ సభ్యులుఉన్నారని తెలిపారు. అలాగే ఈ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న జనగామ జిల్లాకు చెందిన 104 సంవత్సరాలు పూర్తి చేసుకున్న దర్గానాయక్ జీవించి ఉన్నారన్నారు. కనీసం ఆయనకైనా సముచిత స్థానం ఇవ్వలేదన్నారు. ఒక రకంగా వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులను అవమానించినట్లేనని తెలిపారు. ప్రజా పాలన పేరుతో ఈ కార్యక్రమాన్ని రాజకీయం చేశారన్నారు.

దొరలు భూస్వాములు రజాకార్ల హింస, దోపిడి అరాచకాల నుండి విముక్తి కోసం జరిగిన పోరాటంలో అనేకమంది జనగామ ప్రాంతానికి చెందిన వీరులు అమరులయ్యారన్నారు. మంచి మనసులను తట్టి లేపిన జనగామ గడ్డపై అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వారి అవమానించడం బాధాకరమన్నారు. స్వతంత్ర సమరయోధులను సాయుధ పోరాట యోధులను అవమానపరిచిన జనగామ జిల్లా కలెక్టర్‌పై గవర్నర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామన్నారు. రాజ్యాంగయేతర శక్తిగా వ్యవహరిస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తన పద్ధతులు మార్చుకొని రాజ్యాంగ పద్ధతికు అనుకూలంగా నడుచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలాగా జరిపి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సిన జిల్లా కలెక్టర్ ప్రోటోకాల్ ప్రకారం మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డికి ఏ పదవి లేకుండా అధికారికంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో వేదిక పైకి పిలవడం సరైనది కాదన్నారు. ప్రతా పరెడ్డిని పిలిస్తే అన్ని పార్టీలకు సంబంధించిన ప్రతినిధులను కూడా పిలవాల్సిందన్నారు.ఈ విషయం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకు వెళతామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహల్య, రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, చందు నాయక్, వెంకట మల్లయ్య, సిలివేరు లింగం, పాము కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేయాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2024-25 ఖరీఫ్‌సీజన్లో ధాన్యం కొనుగోలుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్.చౌహన్ సూచించారు. రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అంచనా వేయడం జరిగిందని 89 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. జిల్లా స్థాయి అధికారులు ధాన్యం కొనుగోళ్ళకు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్.చౌహన్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో హైదరాబాద్ నుండి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రణాళిక పై జిల్లా అదనపు కలెక్టర్, సంబంధిత ధాన్యం కొనుగోలు అధికారులు, సివిల్‌సప్లైస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగు సలహాలు సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళకు కావలసిన గన్నిబ్యాగులు సిద్ధంగా ఉంచుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం రాకను బట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సరిపడ టార్పాలిన్‌లు, తేమ శాతాన్ని గుర్తించే మాయిచ్చర్ మిషన్ లు, వెయింగ్ మిషన్ లు సిద్ధంచేసుకుంటూ, ధాన్యం నిల్వలకు సామర్థ్యం గల గోదాంలను ముందుగానే గుర్తించాలని, వాతావరణం దృష్టిలో పెట్టుకుని తగిన భద్రత ఉన్నచోటనే కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ విధులు కేటాయించే సిబ్బందికి సన్న రకం ధాన్యం ను గుర్తించేందుకు శిక్షణ ఇప్పించాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ వివరిస్తూ జిల్లాలో 4,74,950 మెట్రిక్‌టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేశామని, 2లక్షల 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 180కేంద్రాలు ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. 51 లక్షల గన్ని బ్యాగులు అవసరమున్నందున ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, సుమారు 60 మిల్లులు పాల్గొన నున్నాయని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ వసంత, సివిల్ సప్లైస్ జిల్లామేనేజర్ హతీరాం, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, జిల్లా సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ చంద్రశేఖర్ ప్రిసైడింగ్‌అధికారిగా వ్యవహరించారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలోని 18 గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను చదివి వినిపించారు. మండలంలో మొత్తం రూ.38,45,5,685లు ఖర్చుచేయగా, కూలీలకు వేతనాలుగా రూ,36,83,8,268లు, రూ.16,17,417లు సామాగ్రి చెల్లింపులు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ పనులపై తనిఖీ నిర్వహించగా ఉపాధిహామీ సిబ్బంది పనిప్రదేశంలో కూలీల మస్టర్లపై సంబంధిత అధికారులు రోల్‌కాల్ చేయడం, కొలతల్లో తేడాలు, మస్టర్లలో కూలీల సంతకాలు, హాజరు లేకుండా వేతనాల చెల్లింపులు, మస్టర్ల హాజరు గణన లెక్కింపులు, తప్పిదాలు, పని ప్రదేశం తేడాలు వంటి తప్పిదాలపై రికవరీ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లావిజిలెన్స్ అధికారి నాగేశ్వరరావు, అంబుడ్స్‌మెన్ రాజు, క్వాలిటీ కంట్రోల్ రాజవర్ధన్ రెడ్డి, ఎంపీడీఓ విజయశ్రీ, ఏపీఓ ప్రేమయ్య, ఈసీ, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వర్కింగ్ మేట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఎస్ఆర్పీ గంగరాజు, డీఆర్పీలు, సామాజిక తనిఖీ బృందం, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియామకమైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు నారగోని పద్మ, చింత జ్యోత్స్న, వడ్లూరి మౌనిక, కాసాని బొందయ్య, యూత్ నాయకులు కుందూరి శ్రీనివాస్ రెడ్డి, కోరుకొప్పుల మహేందర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎంపీడీవో రాములు

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాల పరిశుభ్రతలో అందరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో రాములు అన్నారు. స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛత కార్యక్రమంలో నా బార్డు సౌజన్యంతో ఏపీజీవీబీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛత హిసేవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో ఏపీజీవిబి పాలకుర్తి బ్రాంచ్ మేనేజర్ సమీర్ కుమార్, విడ్స్ ఫైనాన్సియల్ లిటరసీ కౌన్సెలర్స్ పసులాది ప్రశాంత్, బీరెల్లి రవివర్మ, బ్యాంకు సిబ్బంది చాట్ల శ్రీను, భరత్, కృష్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ ఇల్లందుల రాజేందర్ కుమారుడు రిక్కీ (20) అనారోగ్యంతో మంగళవారం మరణించాడు. కాగా ఆయన భౌతికకాయానికి ఎంపీ కడియం కావ్యనజీర్ దంపతులు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, నాయకులు సమ్మయ్య, నరేందర్ రెడ్డి, సురేష్, యాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యువజన కళాకారుల ఎంపిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి కళాకారుల ఎంపికను ఈ నెల 27న స్థానిక జూబ్లీ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట్ రెడ్డి బుధవారం తెలిపారు. 15 నుండి 29 ఏళ్లలోపు ఉన్న కళాకారులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారిని రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు పంపుతారని, రాష్ట్రస్థాయిలో ప్రాథమ స్థానం సాధించిన వారిని 2025 జనవరి 12 నుండి 17 వరకు నిర్వహించే జాతీయ యువజన ఉత్సవాలకు పంపుతారని పేర్కొన్నారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనేదలచిన వారు తమ వివరాలను సెప్టెంబర్ 25 లోపు కలెక్టరేట్లోని జిల్లా యువజన, క్రీడల కార్యాలయం సెకండ్ ఫ్లోర్ (రూమ్ నంబర్ 15)లో స్వయంగా గాని ఫోన్ 9652197323 ద్వారా వాట్సాప్ ద్వారా గాని పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

23న వినియోగదారుల అవగాహన సదస్సు

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లాలో గల అన్ని టెలిఫోన్ ఎక్స్చేంజ్ ల పరిధిలోని లాండ్ లైన్, బ్రాడ్ బ్యాండ్, ఫైబర్ టు హోం మొబైల్ వినియోగదారులకు ఈనెల 23న ఉదయం 10 గంటలకు, టెలిఫోన్ ఎక్స్ చేంజ్ ఆవరణలో వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ జనగామ సబ్ డివిజనల్ అధికారి చంద్రగిరి ప్రసాద్ తెలిపారు. వినియోగదారులకు మొబైల్ రేడియేషన్, సైబర్ నేరాలు, నకిలీ మోసపూరిత కాల్స్, సందేశాలపై అవగాహనతో పాటు బీఎస్ఎన్ఎల్ 4జీ ఆధునీకరణ ప్రాజెక్టు, కొత్త ఓ ఎల్ టీ లు, మరియు బీఎస్ఎన్ఎల్ మొబైల్, బ్రాడ్ బ్యాండ్ సేవాలపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరించబడుతాయి అని ప్రసాద్ గారు తెలిపారు. ఈ సమావేశానికి బీఎస్ఎన్ఎల్ డీజీఎం, ఏజీఎం, ట్రాయి అడ్వైజరీ మెంబర్, అధికారులు పాల్గొంటారని తెలిపారు.

రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ : కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకుల, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ దిష్టి బొమ్మను బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ చౌరస్తా వద్ద, ఆర్అండ్‌బి అతిథి గృహం ఎదుట దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర కష్ణ స్వామి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వంగాళా కళ్యాణి మల్లారెడ్డి తదితరులు మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీపై ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీ దర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, రాహుల్ గాంధీ



బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడినా కూడా ఇప్పటివరకు బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని, ప్రధాన మంత్రి మోడీ, హెూమ్ శాఖ మంత్రి అమిత్‌షా ఈ విషయంలో కనీసం స్పందించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ కూడా చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రామ్ చందర్, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, మీర్దపాక సిద్దులు, జమాల్ షరీఫ్ , జాఫర్ షరీఫ్, బోట్ల నర్సింగరావు, మోటే శ్రీనివాస్, నోముల రాజు గౌడ్, నామాల శ్రీనివాస్ గౌడ్, సాధం జంపన్న, బన్సీలాల్, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, జక్కుల అనిత వేణు మాధవ్, మెరుగు బాలరాజు గౌడ్ , సర్వల నరసింగ రావు, చిర్ర సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ ఎర్రమల సుధాకర్, కంచ రాములు, చింతకింది మల్లేష్, కొన్నే మహేందర్ రెడ్డి, సేవాదళ్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ముత్యాలచందర్, జాయమల్లేష్, నియోజకవర్గ అధ్యక్షులు దాసరి శేఖర్ యాదవ్, ఆకుల లక్ష్మయ్య, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



పాలకుర్తి : బిజెపి అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలందరూ సిద్ధంకావాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిర గాని కుమారస్వామిగౌడ్ పిలుపు నిచ్చారు. మహారాష్ట్రకు చెందిన బిజె పి మాజీ ఎమ్మెల్యే తన్వేందర్‌సింగ్ మార్వా రాహుల్ గాంధీకి హెచ్చరికలు జారీ చేస్తూ ఇందిరా గాంధీ తరహాలో హత్య చేస్తామని ప్రకటించడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమారస్వామిగౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అరాచక పాలన చేస్తుందని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ ఆదినారాయణ, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, పెనుగొండ రమేష్, గాదెపాక భాస్కర్, బైరు భార్గవ్, జలగం కుమార్, ఐలేష్ యాదవ్ లతోపాటు ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్త సమస్యకు పరిష్కారం
మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్‌లో చెత్త నుంచి సేంద్రియ ఎరువుల తయారీకి త్వరలో అడుగులు పడను న్నాయని మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తొర్రూర్ మున్సిపాలిటీ హచ్చుతండా యందు బయోమైనింగ్ స్థలం పరిశీలించడం జరిగిందని, మైనింగ్ ద్వారా శుద్ధి చేసే ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని, చెత్త వ్యర్ధాలు వివిధ దశల్లో శుద్ధి అయ్యాక చివరగా వచ్చే బయో ఎర్త్ ను జీవ ఎరువుగా వినియోగించేందుకు రూ.కోటి పది లక్షలతో తొర్రూరు మున్సిపల్ శాఖ ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు. రోజుకు 350 మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేస్తుందని ప్రాజెక్టు మేనేజర్ వెంకట రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రక్రియకు త్వరలో శ్రీకారం చుట్టం ఉన్నట్లు తెలిపారు. దీంతో పట్టణంలో చెత్త సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ
సీఐటీయూ మండల నాయకులు కొండ ఉప్పలయ్య



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం జమ్మికుంట తండాలా ముంపు వరద బాధితులైన అంగన్‌వాడీలకు సీఐటీయూ ఆధ్వర్యంలో వస్తువులు సరఫరా చేసి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వచ్చినటువంటి వర్షాలకు నష్టపోయిన దానిలోఅంగన్‌శాడీ టీచర్లు కూడా ఉన్నారని వారికి సీఐటీయూ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ చేసి వారికి బాసటగా నిలిచినట్లు తెలిపారు. . ఈ కార్యక్రమంలో సీఐటీయూ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ సీఐటీయూ యూనియన్ కోశాధికారి జినక సైదులు, సీఐటీయూ మండలనాయకులు భూషిపాక ముత్తయ్య, మండల గౌరవ సలహాదారులు పఠాన్, మక్బుల్ ఖాన్, బైరోజ్ పద్మ, గుగులోతు కవిత, తదితరులు పాల్గొన్నారు.

నెలకు సరిపడా మందులు ఇవ్వాలి..
సబ్‌సెంటర్ల ఆకస్మిక తనిఖీలు..



నవతెలంగాణ -మరిపెడ

షుగర్, బీపి ఉన్న పేషంట్లకు నెలకు సరిపోను మందులు ఒకేసారి ఇవ్వాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు అన్నారు. బుధవారం మండలంలోని పురుషోత్తమయగూడెం, చిల్లంచర్ల, ఎల్లంపేట తదితర సబ్‌సెంటర్‌లను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి ఉద్యోగుల వివరాలను సేకరించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ కృష్ణ, ఆచార్యులు, పల్లె దవాఖాన సిబ్బంది సతీష్, ఉపేంద్ర, ఏఎన్‌ఎంలు పద్మ, హుస్సేన్ బి.మహిబూబ, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద నీటిలో మునిగిన రావిరాల గ్రామాన్ని ఆదుకోవాలి
డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి..



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రావిరాల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లలోకి నీరు చేరి ప్రాణ భయంతో బతికిన రావిరాల గ్రామ ప్రజలందరిని ప్రభత్వం, అధికారులు స్వచ్ఛంద సంస్థలను రావిరాల గ్రామ ప్రజలు సుక్క స్వరూప, మార్క బుచ్చమ్మ ,తమ్మనపల్లి స్వాతి అపనపురి జయమ్మ, శ్రీరామ్ హైమావతి, గిరగాని భాగ్యమ్మ అక్కర రాజమ్మ, రాస జానకమ్మ లు కోరినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తహసీల్దార్ తరంగిణికి మమ్ములను ఆదుకోవాలని 200 మందితో కలిసి వినతి పత్రాన్ని అందించే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా రావిరాల గ్రామాన్ని పూర్తిస్థాయిలో అన్ని కుటుంబాలకు అన్ని వర్తించే విధంగా కృషి చేయాలని కోరినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావిరాల గ్రామ ప్రజలు మల్యాల రాజమ్మ వీరవల్లి, ఉమారాణి, చట్ల కిరణ్ మైకత్తుల స్వరూప, అక్కర లక్ష్మి, రుద్రాజ, యాగమ్మ, కడారి పూలమ్మ జక్కుల మౌనిక, అపడాపురి నర్సమ్మ వరుసు అమృతతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ పాలసీలు కుటుంబానికి భరోసా

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం గాలి వెంకటేశ్వర్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ యందు రూ.32705 పాలసీ తీసుకున్నారు. గత కొన్ని రోజుల క్రితం దురదృష్టవశాత్తూ మరణించారు. ,ఆయన చేసిన పాలసీకి గాను రూ.610500 చెక్కును మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజ్ చేతుల మృతుడి కుటుంబానికి అందజేశారు. .ఈ కార్యక్రమంలో అట్ల సురేష్ వరంగల్ డివిజనల్ మేనేజర్ వినయ్, భూపాలపల్లి మేనేజర్ సంతోష్, మహబూబాబాద్ మేనేజర్ శరత్, దస్రూనాయక్, మంజుల, అల్లి రమేష్ , శాగంటి రాములు, సంతోష్ ,లావణ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి
తండావాసుల వినతి..

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

తొర్రూర్ మండలం పోలేపల్లి గ్రామ శివారు చంద్రు తండాలో వ్యాధులు ప్రభలుతున్న తండాకు రాని వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తండావాసులు ధరావత్ భాస్కర్, జాటోత్ శ్రీను, భానోత్ వెంకన్న, ధరావత్ సుజాతలు కోరారు. బుధవారం ఈమేరకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతికు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో తండాలో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నా ఏఎన్‌ఎం, వైద్య సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు, గ్రామానికి దూరంగా ఉందంటూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తండాకు వైద్య సిబ్బంది వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

మహిళలపై ఉన్న వివక్షత హింసను అంతం చేయాలి
సీఐటీయూ నాయకురాలు బెస్త సంపూర్ణ

నవతెలంగాణ- మరిపెడ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల నేటికీ వివక్షత హింసకు పాల్పడుతున్నాయని వాటిని అంతం చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాలలో భద్రత లేకుండా పోయిందని, ప్రాణాలు అరిచేతుల పెట్టుకొని పనిచేయవలసిన పరిస్థితి ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల భద్రత పట్ల అనేక చట్టాలు చేసినప్పటికీ వాటిని అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు. మహిళలు తమకుతాము రక్షణ కోసం చైతన్యవంతంగా తయారు కావాలని, బెదిరింపులకు వేధింపులకు భయపడకుండా ధైర్యంతో మహిళలు ముందుకు సాగాలని ఆమె వారికి ధైర్యం కల్పించారు. ఈ సర్వేలో అంగన్‌వాడీటీచర్లు లక్ష్మీకాంత, గణిత, పార్వతి, పద్మ, సునీత, భద్ర, లావణ్య, సరోజ, కమలమ్మ తదితరులు ఉన్నారు.

అధికారులు ప్రజలతో మమేకమై అంకితభావంతో పని చేయాలి



అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క

నవతెలంగాణ-మహబూబాబాద్

భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రజలతో మమేకమై పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి ధనసరి అనసూయ, సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా తీసుకున్న చర్యలు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానికసంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అన్ని విభాగాల జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మంత్రి ధనసరి అనసూయ, సీతక్క, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా నష్ట పోయిన బాధితులకు కోసం అధికారులు అంకితభావంతో పనిచేసి వారికి మనోధర్యం కల్పించాలని కోరారు. దెబ్బతిన్న (15) ఆర్‌అండ్‌బీ రహదారులు, నేషనల్ హైవేలు వెంటనే మరమత్తులు చేపట్టి అవసరం ఉన్న చోట వంతెనల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయలన్నారు. ఇరిగేషన్ జిల్లాలో (136) చెరువులు నష్టం జరిగినవి కొన్ని చెరువులు మరమత్తులు చేశారని, మిగిలిన చెరువుల పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో (2196) విద్యుత్ పోల్స్ నష్టం జరిగాయని, 1400, స్తంభాలు నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని, నూతన ట్రాన్స్‌ఫార్మర్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. వ్యవసాయం, ఉద్యానవనం పంటల నష్టం వివరాలు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించి నివేదిక సిద్ధం చేయాలన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామా లలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇప్పటి వరకూ 1160 , వైద్య శిబిరాలు నిర్వహించి,19, వేల 724, ల ఫీవర్ సర్వే నిర్వహించి గుర్తించామని, వెంటనే వారికి కావలసిన మందులు పంపిణీ చేసి, వైద్య సేవలు అందించడం జరిగి ందన్నారు. సీతారాం నాయక్‌తండా, రావిలాల లో సూచించిన కాలనీలను తరలి ంచేందుకు అధికారులు సర్వేలు నిర్వహించాలన్నారు. కొత్తగూడా, గంగారం మం డలాల్లో ప్రజల సౌకర్యార్థం సెల్ ఫోన్ టవర్లు నిర్మించడం జరిగిందని అందుకు సంబంధించిన సిగ్నల్స్ గురించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అధికారులకు తగు సూచనలు చేశారు. ఈసమీక్ష సమావేశంలో జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు వారి వారి శాఖల వారిగా నష్టపోయిన ఫోటోల వివరాలను మంత్రి చూపించారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సీతక్క

రూ.40 కోట్ల పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శ్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో ఎంపీ పోరిక బలరాం నాయక్ తో కలిసి మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను దాదాపుగా మండలంలో రూ.40 కోట్ల రూపాయలతో చేపట్టడం జరుగుతుందని, గంగారం మండల కేంద్రం నుంచి కామారం వరకు రూ.20 కోట్లతో డబుల్ రోడ్డు కోమట్లగూడెం పెద్ద రోడ్డుపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.5 కోట్లు, మర్రిగూడెం పెద్దవారుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.60 కోట్లు, దొరవారివేంపల్లి తార్ రోడ్డు రెన్యూవల్‌కు రూ.కోటి 50 లక్షలు, వెంకమ్మ గుంపు తార్‌రోడ్డు రెన్యూవల్‌కు రూ.80 లక్షలు, బర్ల గుంపు తార్‌రోడ్ రెన్యువల్ రూ.80 లక్షలు, కొడిశలమిట్ట గ్రామం నుండి పంది పంపుల గ్రామం వరకు తార్‌రోడ్ నిర్మాణానికి రూ.5 కోట్ల 20 లక్షలు, మామిడిగూడెం నుండి మిర్యాలపెంట గ్రామానికి రూ. కోటి 50 లక్షలు తారు రోడ్డు రెన్యువల్ కు నిధులు కేటాయించామని త్వరలోనే ఈ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ బలరాంనాయక్, సంబంధిత శాఖాధికారులు, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, అనుబంధసంఘాల అధ్యక్షులు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, గ్రామకమిటీ అధ్యక్షులు కార్యకర్తలు, సీతక్క అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



త్వరలో గ్రామపంచాయతీగా దొరవారివేంపల్లి

కొత్తగూడ:

మండలంలోని దొరవారివేంపల్లిని ఇటీవల మంత్రీ వర్యులు సీతక్క పరిశీలన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఏసమస్య లేకుండ చేయడమే ప్రభుత్వ లక్ష్యం. నామీద మీరు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుంటున్నా ప్రతీ సమస్య నాకు సమాచారం అందించండి మీ సమస్యలు తెలుసుకోవడానికే వచ్చానన్నారు అలాగే జరిగే పలు అభివృద్ధి పనులు గురించి చర్చించారు.

గ్రామ సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.25 లక్షలు.

అతి త్వరలో సొంత గ్రామ పంచాయితీగా దొరవారివేంపల్లి కమ్యూనిటీ హాల్ గదుల నిర్మాణానికి రూ.5 లక్షల మంజూరు చేయడం జరిగిందని, దొరవారి వేంపల్లి గ్రామం నుండి కర్నగండికి వెళ్ళే దారి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వడం జరిగింది. మర్రిగూడెం క్రాస్ నుండి గ్రామ రోడ్ నిర్మాణానికి రూ.కోటిన్నర నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, రెండు మండలాల అధ్యక్షులు వద్ద సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశంలో కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం











నవతెలంగాణ-మహబూబాబాద్

రోజురోజుకు దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతుందని అన్ని వర్గాల ప్రజలకు విద్య వైద్యం దక్కడం లేదని, ఉండడానికి ఇల్లు తినడానికి సరైన భోజనం చేయడానికి ఉపాధి దొరకడం లేదని ప్రజలు కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరిగి పోతుందని, స్వార్ధ ప్రయోజనాలు సంపన్నుల లబ్ధి కోసం పనిచేసే బూర్జువా పార్టీలు ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చలేవని, దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం మహబూబాబాద్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదులశ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ (ఎం) అనుబంధ ఐద్వా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షురాలు సూర్ణపు సావిత్రమ్మ సంస్మరణ సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడారు.. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ స

- సావిత్రమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు
- నాయకుల ఘన నివాళి

భ్యులు సుంకరి వీరయ్య మాట్లాడుతూ సోమయ్య సావిత్రమ్మ ప్రజా పోరాటాలు ఆదర్శంగా నిలిచారని సమానత్వం, సమన్యాయం, సమాజమార్పు కోసం తీవ్రంగా కృషి చేశారన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ ఓటమి ఎరుగని నేతగా సీపీఐ(ఎం) నాయకులు కౌన్సిలర్ సుర్ణపు సోమయ్య ఐదు సార్లు గెలు పొందడంలో సావిత్రమ్మ అను నిత్యం అండగా నిలిచారన్నారు. ఆమె మరణానంతరం అంతిమయాత్రలో పాల్గొన్న అశేష జన వాహిని నేడు సంస్మరణ సభకు హాజరైన ప్రజల నీరాజనాలు కుటుంబం ప్రజలకు చేసిన సేవలకు నిదర్శనమన్నారు. ట్రై కార్ చైర్మన్ తేజవత్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం అందరికి సమానత్వం కోసం సోమయ్య సావిత్రమ్మ చేసిన సేవలు మరువలేనివనిని ఆ కుటుంబంతో తనకు అత్యంత సాన్నిహిత్యం ఉందన్నారు ప్రజల కోసం పనిచేసిన సావిత్రమ్మ శాశ్వతంగా ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ మానుకోట ప్రాంతంలో ధ్రువతారగా ప్రజా పోరాటాల్లో నిలిచిన సావిత్రమ్మ మరణం పార్టీకి, కార్మిక ఉద్యమాలకు తీరని లోటన్నారు ఆమె భౌతికంగా మన మధ్య లేకున్నప్పటికీ ఆమె ఆశయ సాధన కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగన్న మాట్లాడుతూ ప్రజాపోరాటాలలో సావిత్రమ్మ అగ్రస్థానంలో నిలిచారని ఆమె మరణం పార్టీకి, ఉద్యమాలకు తీరని లోటన్నారు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరా టాలలో మహిళలది కీలకపాత్ర అని సావిత్రమ్మ లాంటి నిప్పు కనిక పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచి మహిళల పక్షాన పని చేశారన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ సీపీఐ(ఎం) జిల్లా పార్టీకి అనుబంధంగా మహిళా సంఘాన్ని బలోపేతం చేసి పోరా టాలలో మహిళలను నిలవడంలో సావిత్రమ్మ ప్రధాన భూమిక పోషించారన్నారు. పార్టీ ఏ పిలుపు ఇచ్చినా ఏ పని చెప్పినా నిఖచ్చితంగా పూర్తి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ పార్టీలనుంచి వచ్చిన వ్యాపార వాణిజ్య వర్గాలు, కాంగ్రెస్, టీడిపి టిఆర్ఎస్, సీపీఐ(ఎం) సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు, కౌన్సి లర్లు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందునూరి కవిత, గాడిపల్లి ప్రమీల, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మారినేని వెంకన్న, ఘనపురపు అంజయ్య, చుక్కల ఉదయ్ చందర్, సీపీఐ(ఎం) నాయకులు ఆకుల రాజు శెట్టి వెంకన్న, అల్వాల వీరయ్య, బానోతు సీతారాం, ప్రజా సంఘాల నాయకులు, కొండ్రఎల్లయ్య, పిల్లిసుధాకర్, జిన్నారెడ్డి, వెంకటేశ్వర్లు, హరినాయక్, చెన్నూరు, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేతో ఓటర్ జాబితా సవరణ
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల జాబితాను సవరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి.సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీనీ సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్‌లు ఎన్నికల విభాగం సిబ్బందితో జిల్లాలో జరుగుతున్న ఎలక్ట్రోల్ నమోదు, ఇంటింటి సర్వే, పోలింగ్ స్టేషన్ నిర్వహణ ఏర్పాటు, స్వీప్ ఆక్టివిటీస్, ఓటరు జాబితా మార్పులు, చేర్పులు, పరిశీలన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు జాబితా ప్రకారం స్థానికంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి తిరుగుతూ జాబితాను సరిచేయాలని, మరణించిన వారి పేర్లు తొలగించి, అడ్రస్ చేంజ్, ఆన్‌లైన్‌లో వచ్చిన ఫామ్స్‌ని విచారణ చేసి ఐటి టూల్స్ ద్వారా సరి చేయాలని, 15 వందలు ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు గుర్తించి మరొక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి, ఓటరు జాబితా, స్వీప్ ఆక్టివిటీస్, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, తదితర అంశాలపై జిల్లాలో తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు, ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మహబూబాబాద్, తొర్రూర్ ఆర్డీఓలు ఎల్.అలివేలు, జి.నరసింహారావు, కలెక్టరేట్ ఏఓ పవన్ కుమార్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్, ఎన్నికల విభాగం సిబ్బంది ఉన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కంఠాయపాలెం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి ప్రభుత్వ పరంగా కూడా ఆదుకోవాలని అధికారులను ఫోన్ చేసి ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని రకాల సహాయ సహకారాలను అందించాలని అధికారులను కోరారు. తొర్రూర్ మున్సిపాలిటీకి డంపింగ్ యార్డ్ లేక రోడ్లపైనే చెత్త వేయడంతో కంఠాయపాలెం గ్రామానికి రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామ ప్రజలు మాజీ మంత్రి దయాకర్‌రావు దృష్టికి తీసుకువచ్చారు.

ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, నలమాస ప్రమోద్, మహంకాళి భూపతి, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ వైఖరిని సహించేది లేదు: మంత్రి సీతక్క
నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ కేంద్ర నాయకత్వంపై విషంచిమ్ముతూ హేళనగా మాట్లాడుతున్న బిజెపి నేతల వైఖరి సహించేలేదని శిశు సంక్షేమ సంక్షేమ శాఖామంత్ర ధనసరి అనసూర్య సీతక్క అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ నేతల వైఖరికి నిరసనగా ధర్నా చేసి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మహబూబాబాద్ పట్టణ లో డిసిసి కార్యాలయం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ప్రదర్శన చేసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. నెహ్రూ చౌరస్తాలో ధర్నా నిర్వహించగా సీతక్క మాట్లాడారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరాం నాయక్ పట్టణ అధ్యక్షులు అంజయ్య , మండల పార్టీ అధ్యక్షులు, రాంరెడ్డి, వెంకన్న, సతీష్, ప్రభాకర్, నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు, అనుబంధ సంఘ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



'తూర్పు'లో పర్యటించిన మెదక్ ఎంపీ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు పర్యటించారు. మొదట భద్రకాళి గుడిలోకి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ స్వాగతం పలికారు.మట్టేవాడ ఎస్ఎస్‌కె సమాజ్‌లో పత్రికా సమా వేశంలో మాట్లాడుతూ అమెరికా పర్యటనలో భారత దేశం, ప్రజాస్వామ్యం పట్ల, భారతదేశ ప్రజలను అవమా నించేలా రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సిక్కులను ఊచకోత కోసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డితో పోతే కుక్క తోక పట్టి గోదావరి ఏగినట్టు అవుతుందని అన్నారు. కౌశిక్‌రెడ్డి వ్యవహారం కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్నట్లు ఉన్నదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో బండి సంజయ్, నా పై వరంగల్ జిల్లాలో దాడి గురించి కేటీఆర్ అప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

మతి భ్రమించి మాట్లాడొద్దు

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర అభివద్ధి, పేదల సంక్షేమం అంటే ఓర్వని బీజేపీ అగ్రవర్ణాలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య హెచ్చ రించారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. 17న రోజున తెలంగాణ ప్రజాపాలన దినోత్స వం-2024ను పురస్క రించుకొని నియోజకవర్గ కేంద్రంలో



గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జాతీయ పథకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం రాష్ట్ర గీతాన్ని కూడా పాడారని తెలిపారు. అయితే బీజేపీ పార్టీలోని అగ్రవర్ణాలకు చెందిన నాయకులు, బీఆర్ఎస్ నాయకులు వ్యంగ్యంగా ఆరోపణలు చేయడం తగదన్నారు. బీజేపీ నాయకులు అధిష్టానం మెప్పు కోసం చిల్లర, మల్లారగా మాట్లాడితే ఉరుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేపాక సమ్మయ్య వర్ధన్నపేట ఎస్సీ సెల్ టౌన్ ప్రసిడెంట్ చేరుపెల్లి బాబు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఐత ప్రవీణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి జనగాం చంద్రమొగిలి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి కంధిక ఎల్లస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు చర్చకు సిద్ధమేనా...?

నవతెలంగాణ-పర్వతగిరి

నిజాలు ఒప్పుకోలేని కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు భయపడేది లేదనీ, ప్రజా పాలన దినోత్సవం రోజు జరిగిన జెండా వందన కార్యక్రమంపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నారా అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్‌రెడ్డి సవాల్ చేశారు.వర్ధన్నపేట మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడారు.వర్ధన్నపేట. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, కాంగ్రెస్



నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించిన తర్వాత జాతీయ గీతాన్ని ఆలపించారా దాని తర్వాత వారి ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన రాష్ట్ర గీతాన్ని అయినా పూర్తిగా ఆలపించారా, తప్పులు చేసి వాటిని ఒప్పుకొని ప్రజలకు క్షమాపణలు చెప్పకుండా మత వాదులని మతవాద పార్టీలని ఏనాడు పేదల గురించి ఆలోచించలేదని మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల విమర్శలను తప్పుపట్టారు.

దోమతెరల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా భారత ప్రభుత్వ సంస్థ ఫ్యాక్ట్ కంపెనీ దోమ తెరలు పంపిణీ చేసిందని ఫ్యాక్ట్ సేల్స్ వరంగల్ జిల్లా అధికారి విష్ణువర్ధన్ తెలిపారు. వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లిలో బుధవారం భారత ప్రభుత్వ సంస్థ ది ఫెర్టిలైజర్ అండ్ కెమికల్స్ ట్రావెన్కోర్ లిమిటెడ్ (ఫ్యాక్ట్) ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలకు ఉచితంగా దోమతెరలను పంపిణీ



చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఫ్యాక్ట్ సేల్స్ వరంగల్ జిల్లా అధికారి విష్ణువర్ధన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ హాజరై ప్రజలకు దోమతెరలను పంపిణీ చేశారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకొని స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద హాస్పిటల్ డాక్టర్ శ్రీలత, పల్లె దావఖాన డాక్టర్ సౌమ్య, యువజన సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని తురుకల సోమారం పరిధిలోని గుంటూరుపల్లికి చెందిన తాటికాయల బాబు (ఆటో డ్రైవర్) ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబానికి ఆటో యూని యన్ తరపున 100 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం లో యూనియన్ అధ్యక్షులు దేవరాజ్, ఆటో



యూనియన్ సభ్యులు గొల్లపెల్లి వెంకన్న, రాపాక రమేష్, కత్తి శ్రీనివాస్, ఎండీ అన్వర్, ఎస్కే బాబూమియా, జంగిలి అశోక్,ఎండీ సోని అహ్మద్,ఎస్కే. అక్బర్ పాషా,ఎండీ నజీర్, నర్మెట్ట రవి, ఎం డి. కరీం తదితరులు పాల్గొన్నారు.

టీ స్కాబ్ చైర్మన్‌కు టీఏఎస్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

టీ స్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావును కలిసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య బుధవారం హనుమకొండ జిల్లాలోని డిసీసీ బ్యాంకు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్‌రావును



తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుసకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లెంగుల యాదగిరి, గబ్బెట బాబు, మామిళ్ల సారయ్య, బోయిని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజిరెడ్డికి మండల అధికారుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి తండ్రి ఇటీవల మరణించగా సమాచారం అందుకున్న మండల తహశీల్దారు విజయసాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీఈఓ ధనలక్ష్మి, ఏపీఎం వేణు. సీసీ లు గోలి కొమురయ్య, రమేష్ లు బుధవారం రాజిరెడ్డి స్వగ్రామం దమ్మన్నపేటకు చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి



తెలిపారు. కార్యక్రమంలో దమ్మన్నపేట వివో ఏలు పద్మ, సుజాత, శిరీష, అనిత, ఎస్విఈపి సిఆర్పి సునీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరపతి సంఘం కార్యాలయంపై దాడి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ యువజ్యోతి కాలనీలోని పరపతి సంఘం కార్యాలయంపై బుధవారం తెల్లవారుజామున కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి అందులోని వస్తువులను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా యువ జ్యోతి పరపతి సంఘం సభ్యులు మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు తమ కార్యాలయంపై దాడి చేసి డిజె సౌండ్ స్పీకర్స్, ఫ్లెక్సీ బోర్డును, ధ్వంసం



చేశారని తాళాలను పగలగొట్టి లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారని తెలిపారు. పరపతి సంఘం కార్యాలయం పై దాడి విషయం ఇంతేజార్ గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలతా భాస్కర్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

జలపర్యవేక్షణ దినోత్సవంపై అవగాహన

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్ఎం శారదా బాయి అధ్యక్షతన అభ్యుదయ సేవా సమితి, ఫ్రెష్ వాటర్ నెట్ వర్క్ సౌత్ ఆసియా సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ జల పర్యవేక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫ్రెష్ వాటర్ నెట్వర్క్ సౌత్ ఏషియా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మండల పరశురాములు మాట్లాడుతూ నీరు లేకుండా మనిషి జీవించడం అసాధ్యమని, నీరు మన రోజువారి జీవితంలో అవసరాలతో పాటు విద్యుత్ ఉత్పత్తికి, వస్తువుల తయారీకి ఉపయోగ పడుతుందన్నారు.



నదులు సముద్రాలు మహా సముద్రాలు సరుకును రవాణా చేయడానికి ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని వధా చేయకుండా రక్షించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆడెపు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఎంజీఎం ఆసుపత్రి హెచ్‌ఓడీలతో సమీక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ మురళితో కలిసి ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోగులకు మెరుగైన వైద్యం అందించుటకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత విభాగాల హెచ్‌ఓడీలతో కలెక్టర్ కులంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంజీఎం ఆస్పత్రికు ప్రతి రోజు సుమారు 2000మంది అవుట్ పేషెంట్ వస్తున్న దష్ట్యా ఓపి యూనిట్లు వయో వృద్ధుల వార్డుకు మార్చాలని, వయోవద్ధుల వార్డును కాకతీయ మెడికల్ కళాశాలలోని పిఎంఎస్ ఎస్‌వైకి మార్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతమున్న ఓపి వార్డును నవీకరించి రోగులు, అటెండెంట్స్‌ల విశ్రాంతి కోసం ఏర్పాటు చేయాలన్నారు. రోగుల సౌకర్యార్థం ఓపిలో చీటీలు అందించే కౌంటర్ల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో సూపరింటెండెంట్ మురళి, ఆర్ఎంఓలు పాల్గొన్నారు.



ఓటర్ల జాబితాను పారదర్శకం

పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించుటకు చర్యలు చేపడు తున్నామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి రామిరెడ్డి తో కలసి గ్రామపంచాయతీల ఓటర్ల జాబితా, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటర్ల జాబితా రూపకల్పన పై జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందిస్తామని అన్నారు. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న ముసాయిదా ప్రచురించ డం జరిగిందని అన్నారు.జాబితాపై సెప్టెంబర్ 13 నుంచి 21వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుం దని అన్నారు. ఈ నెల19 వ తేదీన మండల స్థాయిలో ఎంపీడీఓ ల ఆధ్వర్యంలో రాజకీయ రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారని, సెప్టెంబర్ 28న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండేలా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియనుతో పాటు మ్యాపింగ్ ప్రక్రియ ను నూరు శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అభ్యంత రాలు, ఫిర్యాదులను సత్వరమే పరిష్కారం చూపాలని అన్నారు. జిల్లాలో 13 మండలాల పరిధిలో 325 గ్రామ పంచాయతిల పరిధిలో 2828 వార్డులున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎల్పీఓ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధు లు, తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో జవాబుదారీతనం అవసరం

మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

విధి నిర్వహణలో జవాబుదారీతనం అవసరమని బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు.బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో పలు అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నాలాలు చెరువులు బఫర్ జోన్లు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న నిర్మాణాలతో పాటు కార్పొరేషన్ పరిధిలో ఉన్న పార్కుల సమాచారం ప్రభుత్వ ఆస్తుల సంబంధిత సమాచారంతో పాటు నగర వ్యాప్తంగా 66డివిజన్‌లలో ఉన్న పక్కా గృహాలు బిపిఎల్ గృహాలకు సంబంధించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి గుర్తించి సమగ్ర వివరాలతో నమోదు చేసి నివేదిక అందజేయాలని, ఎల్ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి సంబంధిత అంశాలను ఇన్చార్జి సి.పిని కమీషనర్ అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన అనంతరం వారికి నిర్దేశించిన ఫీజు చెల్లించేలా చూడాలని ఇందుకు చెందిన దశల వారిగా ఫైళ్ల పురోగతి సమాచారం పై టౌన్ ప్లానింగ్ సిబ్బందికి అవగాహన అవసరం



అని బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రకటన బోర్డుల రేనివల్ నోటీసులు జారీ అనుమతుల అందజేత తీరును ఇన్చార్జి సి.పి నీ కమీషనర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగానికి చెందిన ఫిర్యాదులు, అవే సమస్యలు పునరావతం అవుతున్నాయని వాటి పరిష్కారం పై ప్రత్యేక దష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని కమీషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏసిపిలు శ్రీనివాసరెడ్డి, ఎర్షాద్, టిపిఎస్‌లు అనిల్, రజిత, రోజారెడ్డి, శ్రీకాంత్ పాల్గొ న్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ డిఎలను విడుదల చేసి పిఆర్సిని వెంటనే ప్రకటించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. బుధవారం మండలంలోని కొండూరు, కొలనుపల్లి, బురహన్ పల్లి, మైలారం, ఊకల్, గట్టికల్, పెర్కవేడు గ్రామాల్లోని పాఠశాలలను సందర్శిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలకు పీఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని ఉపోద్ఘాటించారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్‌ను పునఃహరద్ధరించాలని అన్నారు. కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులకు, సిబ్బందికి కష్టానికి తగిన వేతనాన్ని చెల్లించాలని వివరించారు. సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ టైం స్కేల్స్ ను వర్తింపజేయాలని



ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మడి వెళ్లి వెంకటేశ్వర్లు,పూర్వ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉత్కూరి అశోక్, మండల నాయకులు ఎం శ్రీనివాస్, ఎండి అబ్దుల్ సాబీర్, డి సుధీర్, జి సౌమిత్రి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు యూ డైస్ అత్యంత ప్రామాణికం

జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ టి.విజయ్‌కుమార్

నవతెలంగాణ-చెన్నారావుపేట

పాఠశాలకు యూ డైస్ అత్యంత ప్రామాణికం అని జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ టి.విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం చెన్నారావుపేట హైస్కూల్‌లో యూ డైస్‌పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలకు చెందిన పక్కా సమాచారాన్ని యూ డైస్ ఫార్మాట్ లో జాగ్రత్తగా నింపాలన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల వివరాలు, విద్యార్థుల సంఖ్య, తరగతి గదులు, ఉపాధ్యాయుల సంఖ్య, టాయిలెట్స్, వంట గది, స్టూడెంట్ ప్రొఫైల్, టీచర్ ప్రొఫైల్ తదితర వివరాలను తప్పకుండా నింపాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆధార్ కల్గి ఉండాలని యూ డైస్ ప్లస్ లో ఎంటర్ అయి ఉండాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరును ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరును నమోదు చేయాలని యూ డైస్ ఫార్మేట్ ను జాగ్రత్తగా నింపి త్వరగా కౌంటర్ సంతకంతో



ఎంఆర్సి కార్యాలయంలో అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ ప్లానింగ్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రావు, మండలవిద్యాశాఖాధికారిని రత్నమాల, మండల నోడల్ ఆఫీసర్ సరళ, చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

హైడ్రాతో పేద ప్రజల గూడు గల్లత్తు

నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాతో పేద ప్రజల ఇండ్లను కూల్చుతూ గూడు లేకుండా చేయడం హేయమైన చర్య అని ఎంసీపీఐ (యూ) పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గుగులోత్ అరుణ్‌నాయక్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు ఉండి నిర్మాణాలు చేపట్టి, ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు చెల్లిస్తున్నటువంటి గహ యజమానులకు ఎలాటి నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూల్చడం సరికాదు అని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. భూములను కొనుగోలు చేసి అధికారుల అనుమతి తీసుకొని కష్టపడి సంపాదించిన డబ్బుతో ఇల్లు కట్టుకుంటే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో డ్రామాలు చేస్తూ పేద ప్రజలకు గూడు లేకుండా చేయడం హేయమైన చర్య అన్నారు. నివాసముంటున్న ఇంటి స్థలాలకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ హైడ్రా అంటూ పేద ప్రజల ఇండ్లను ధ్వంసం చేస్తున్నారు అని తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుంచి నివసిస్తున్న



నిరుపేద ఇళ్లను కూల్చడమే నా ప్రజాపాలన అంటే అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైడ్రాలో ఇల్లు కోల్పోయిన పేద ప్రజలకు 25 లక్షల రూపాయలు నష్టపరిహారాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాయిత వెంకన్న, బుర్కా యాకయ్య, గుగులోత్ దేవుల, గుగులోత్ బాలు, మాన్సింగ్, కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ పై మావి నిరాధార ఆరోపణకావు

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా శాఖ

నవతెలంగాణ-ములుగు

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి పాణిని,ఏసిజిఇ జయదేవ్‌లు అవినీతి, అక్రమాలపై పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకి మెమోరాండం ద్వారా సమర్పించిన సమాచారం సత్యదూరమని, యుయస్పీసి గుర్తింపు లేని సంఘమని, వారిచ్చే వార్తలు రాయకూడదని జిల్లా విద్యాశాఖాధికారి తెలియజేయడం ఆయన నియంతత్వ ధోరణికి అద్దం పడుతుందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు చాపబాబు, జిల్లా నాయకులు నాయకులు వాసుదేవ రెడ్డి హట్కర్ సమ్మయ్య, గన్‌రెడ్డి ఆదిరెడ్డి, రేగా నరేంద్ర కుమార్,పొడేటి సమ్మయ్య,పల్లె నాగరాజు, జక్కుల వెంకటస్వాములు సమిష్టిగా జిల్లా విద్యాశాఖాధికారి వ్యాఖ్యలను ఖండించారు. బుధవారం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీలో పదిహేను సంఘాలు కలిసి ఐక్య కార్యాచరణతో రాష్ట్ర స్థాయిలో చాలా సంవత్సరాలుగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై నిరంతరం స్పందిస్తూ రాజీలేని పోరాటాలను కొనసాగిస్తున్నదన్నారు.గతంలోయు యస్పీసి తో జరిగిన చర్చలో జిల్లా విద్యాశాఖాధికారి ఇచ్చిన హామీకీ కట్టుబడి జయదేవ్‌ను , యాసమ్ విక్రమ్‌రాజ్ ను పాఠశాల విధులకు పంపి వారి స్థానాల్లో సీనియర్లను నియమించాలని, కాలపరిమితి ముగిసిన సమగ్ర శిక్ష కోఆర్డినేటర్స్ ను,జిసిడిఓ లను తొలగించి నిబంధనల ప్రకారం సీనియర్లుతోను పరీక్షలు రాసిన వారితో భర్తి చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. యుయస్పిసి లేవనెత్తిన అంశాలు పరిష్కరించనిచో భవిష్యత్తు కార్యాచరణ ఉదతమవుతుందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకత్వం హెచ్చరిస్తున్నదన్నారు.

ఆపరేషన్ కగన్ దాడిని ఓడిద్దాం

-సెప్టెంబర్21 నుంచి అక్టోబర్ 22 వరకు పార్టీ వార్షికోత్సవాలను జరుపుకుందాం..

-వెంకటాపురం, వాజేడు ఏరియా కమిటీ సీపీఐ(మావోయిస్టు)పేరుతో కరపత్రాలు

నవతెలంగాణ-వెంకటాపురం

భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు ఏర్పడి 20 సంవత్సరాల సందర్భంగా సెప్టెంబర్. 21 నుంచి అక్టోబర్ 20 వరకు పార్టీ 20 వసంతాలు ఘనంగా నిర్వహించాలని వెంకటాపురం వాజేడు ఏరియా కమిటీ సీపీఐ (మావోయిస్టు) పేరుతో కరపత్రాలు వాట్సాప్ గ్రూపుల్లో దర్శనమిచ్చాయి.



శత్రువువ్యూహాత్మక ఆపరేషన్ కగన్ దాడిని ఓడించాలని పార్టీ శ్రేణులు, ప్రజానిర్వహకులు, విప్లవ ప్రజానీకానికి పిలుపునిచ్చారు.

వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా చిన్న రంగయ్య

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో బుధవారం కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శిగా వల్లందాసు చిన్న రంగయ్యను మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ నియమించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులతో కలిసి శ్రీనివాస్ నాయక్ ఘనంగా సన్మా



నించారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాల్లె రాజుగౌడ్, వడ్లకొండ మాజీ ఎంపీటీసీ అత్తి రేవతి, నాయకులు కుమారస్వామి, రంగయ్య నరుకుడు సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

14వ డివిజన్ ఏనుమాముల గ్రామంలో బుధవారం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు 50కేజీల బియ్యం, ఆర్థికసాయాన్ని అందించారు. ఏనుమాముల గ్రామానికి చెందిన పెనుకుల రాజు-స్రవంతిల కూతురు రిత్విక (5)పై గత శనివారం ప్రమాదవశాత్తు వేడినీరు శరీరంపై పడి తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు చిన్నారిని వెంటనే నగరంలోని ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం రిత్విక మతి చెందింది. విషయం తెలిసిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రిత్విక కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యంతో పాటు నగదు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సౌరం అభిలాష్, చిన్నయ్య, మాణిక్యం, లాజర్, ప్రభాకర్, అభిషేకం, విజయ్ పాల్గొన్నారు.

20న సొసైటీ 67వ వార్షిక మహాసభ

చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఈ నెల 20న శుక్రవారం చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 67వ వార్షిక మహాసభ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి, సొసైటీ సీఈవో చిట్టె రవి తెలిపారు. సొసైటీ ఆవరణలో శుక్రవారం ఉదయం 11గంటలకు వార్షిక మహాసభ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులు విధిగా హాజరై మహసభను విజయవంతం చేయాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

నవతెలంగాణ-రాయపర్తి

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీఓ కూచన ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలో 40 గ్రామాల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టి బస్టాండ్ ఆవరణలో మానవహారాన్ని నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిసరాల శు భ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరు పాటిస్తే ఆరోగ్యంగా జీవించవచ్చు అన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వినోద్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారె కష్ణమూర్తి, అంగన్వాడి టీచర్లు విజయరాణి, కవిత, కష్ణవేణి, శశిరేఖ, జీపి సిబ్బంది కరొబార్ మల్లయ్య, పిల్లి రాజు, కొండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

వర్తమాన రాజకీయాలు వామపక్ష శక్తుల కర్తవ్యంపై సదస్సు

నవతెలంగాణ-కాశిబుగ్గ

సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21వ తేదీల్లో వరంగల్ నగరంలో దేశంలో వర్తమాన రాజకీయాలు-వామపక్ష శక్తుల కర్తవ్యంపై రాష్ట్రస్థాయి సదస్సు (వర్క్ షాప్) నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి బుధవారం తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. సదస్సు విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
మహబూబాబాద్
గురువారం సెప్టెంబర్ 19, 2024 www.navatelangana.com



సాగునీరు అందక ఎండిపోతున్న పొలాలు
ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామ అటవీప్రాంతంలో ఉన్న చిన్నతరహా బొగ్గుల వారు ప్రాజెక్టు ఆయకట్టు పొలాలకు సాగు నీరు అందించే కాలువలు కొన్నేళ్లుగా అస్తవ్యస్తంగా మారడంతో పొలాలకు సాగు నీరు అందక వరి పొలాలు ఎండిపోతున్నాయని ఎడ్లపల్లి, కొయ్యూరు, వల్లెంకుంట గ్రామాల రైతులు రైతులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడులు పెడితే పంటలు ఎండిపోతున్నాయన్నారు. అధికారులకు చెప్పినా కాలువలు శుభ్రం చేయడం లేదని వాపోయారు.తాము పొలాలపైనే జీవనాధారంగా పొలాలు సాగు చేసుకుంటూ జీవిస్తున్నామన్నారు. ఈ ప్రాంత వాసులకు వ్యవసాయం లేకుం టే జీవనాధారం లేదని ఈసందర్భంగా స్థానిక రైతులు తెలిపారు. రైతులకు పొలాల్లోకి వదిలే కాలువలు మరమ్మతులు లేక పొలాలకు నీరు అందక అస్తవ్యస్తంగా మారి వ్యవసాయ రైతుల జీవనాధారం దెబ్బతింటుందని, రైతులకు కాలువల ద్వారా పొలాల్లోకి నీరు అందక రైతుల పొలాలు ఎండిపోతున్నాయని స్థానిక రైతులు తెలిపారు. కావున ప్రాజెక్టు సంబంధించిన ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మా పొలాలు పూర్తిగా ఎండిపోకముందే సాగునీరు ప్రాజెక్టు నుండి అందే విధంగా కాలువల మరమ్మత్తులు చేపట్టి రైతుల ఇబ్బందులను తీర్చాలని స్థానిక రైతులు ఈ సందర్భంగా గడ్డం రమేష్, గడ్డం చిన్నమల్లయ్య, గడ్డం రాజయ్య జి.సమ్మరాజు, పి.పోచయ్య జి.స్వామి, జి.రమేష్, కె.సంపత్, స్థానిక రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

స్వచ్ఛత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
కలెక్టర్ రాహుల్‌శర్మ

నవ తెలంగాణ మల్హర్ రావు./కాటారం

సచ్చత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. బుధవారం కాటారం మండలంలోని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో గ్రామీణ అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో కలెక్టర్ హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యత ఆయన పేర్కొన్నారు. గ్రామాలు స్వచ్ఛత సాధించుటకు వచ్చే నెల 2వ తేదీ వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు జరుగనున్నాయని ఇట్టి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమాల్లో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మండల ప్రత్యేక అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన దినోత్సవం..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

"సామాన్యుని చేతికి అధికారం వచ్చిన రోజే నిజమైన ప్రజాపాలన" అని డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహదేవ్‌పూర్ లో సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా కళాశాలలో పతాకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో నిర్వహించడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గురుకులాల సమస్యలు పరిష్కరించాలని గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. రాష్ట్ర గురుకుల ఉపాధ్యాయుల జేఏసీ పిలుపు మేరకు బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలుర పాఠశాల ముందు గురుకుల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గురుకుల జేఏసీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ... రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా సెలవులు, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఆడవారికి ప్రసూతి సెలవులు, హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వానికి విన్నవించారు.

సీనియర్ నాయకులు దుర్గయ్యకు పరామర్శ..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగమల్ల దుర్గయ్య మాతృమూర్తి కీర్తి శేషులు సమ్మక్క దశదిన కర్మకు బుధవారం . బోర్లగూడెం మాజీ ఎంపీటీసీ వావిల్ల పాపయ్య, కాంగ్రెస్ నాయకులు మాలోత్ నవీరామ్, ఠాకూర్ రవి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు అట్టెం రమేష్, గోగికార్ శ్రీనివాస్, అట్టెం వెంకన్న, శ్రీను, తెలుగుదేశం పెద్దపెల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అందె భాస్కరాచారిలు హాజరై దుర్గయ్యను పరామర్శించారు.

బాల్య వివాహాలపై అవగాహన

నవతెలంగాణ-గణపురం

బాల కార్మికులు బాల్య వివాహాలపై చైల్డ్ హెల్ప్ లైన్ మండల ఇన్‌ఛార్జ్ సాయిరాం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై రేఖ అశోక్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు ఆపద సమయంలో 1098 టోల్ ఫ్రీ నెంబర్ ని ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళా సాధికారిత ఇంచార్జ్ కోఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ మహిళలు ఆపద సమయంలో 181 టోల్ ఫ్రీ నెంబర్ ని ఉపయోగించుకోవాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ముందుకు సాగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ మమత, ఇన్‌ఛార్జ ఎపీఎం .ఇమామ్, సీసీలు శకుంతల. మహిళా సంఘం సభ్యులు విజయ , కళావతి, రమ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

విద్యార్థులను క్రీడల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో పీడీ గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 68వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్ఐ) పీడీల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ఆటలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు.మండల స్థాయి క్రీడా సెలెక్షన్స్ ఈ నెల 24 న మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలో 14,17, సంవత్సరాల బాల బాలికలకు (కబడ్డీ, ఖోఖో, వాలీబాల్) విభాగంలో ఎంపికలు జరుగుతాయని మండలంలోని అన్ని ప్రభుత్వ ,ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. ఈసమావేశంలో సీనియర్ ఉపాధ్యాయురాలు భాగ్యశ్రీ, అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, పిడి లు సందీప్, శ్రావణి ,అజయ్, శ్రీనివాస్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీలో మహదేవపూర్ ప్రాజెక్ట్ అధికారి రాధిక ఆదేశాల మేరకు అంగన్‌వాడి సెంటర్‌లో బుధవారం అక్షర అభ్యాసం అన్నప్రాసనం చేశారు. ఈ కార్యక్రమం లో అన్నారం గ్రామ పంచాయతి లో ని అంగన్‌వాడీ సెంటర్ అంగన్‌వాడీ టీచర్ మంచి నీళ్ల శ్రీలత, ఇరుగురాల సుశీల, చందుపట్ల స్వరూపారాణి, ఆయాలు, ఏఎన్ఎం ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

నవతెలంగాణ- ఇనుగుర్తి



మండల కేంద్రంలో బుధవారం మహమ్మద్ జన్మదినం మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని ముస్లింలు ఎస్ఎం హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా స్థానిక పీర్ల మందిర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఎం హుస్సేన్ మాట్లాడుతూ చెడుని విడనాడి మనిషి స న్మార్గంలో నడిపించిన మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణ యో గ్యమన్నారు. ప్రపంచంలో శాంతి పూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తమ జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అన్నారు. అలాగే సర్వ మానవ ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పీర్ల మందిరం దగ్గర భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో హఫీజ్‌సాబ్ అంజు, టాపిక్, ఎండి నబి, రహీం, జలీల్, యాకుబ్‌పాషా, ఇమాం, ఖాజాపాషా, రసూల్, కరిముల్లా, సలీం, జల్ఫకార్, తాజోద్దీన్‌ఖాన్, సలీం, యాకూబ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు

గురుకులాల కామన్ డైరెక్టరేట్‌ను ఏర్పరచాలి



టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

నవతెలంగాణ-మరిపెడ

సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ గురుకులాలు అన్నింటిని ఒకే గొడుగు క్రిందకు తీసుకువచ్చి కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, కామన్ స్టాఫ్ ప్యాటర్న్ ఉండేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముర ళీకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. మరిపెడ మం డలం లోని అన్ని గురుకులాలను వారు సమస్యల సేకరణ క్యాంపెయిన్‌లో భాగంగా సందర్శించి వారు మాట్లాడుతూ గురుకులాలలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా మౌళిక వసతులను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు, మెస్ ఛార్జిలను పెంచాలని, విద్యార్థులకు స్టడీ టేబుల్స్ , కాట్స్‌ను అందించాలని, స్థానిక వైద్యుల చేత వారంలో రెండు రోజుల పాటు విద్యార్థులకు వైద్యం అందిం చాలన్నారు, బోధన సమయాన్ని విద్యార్థుల మాన సిక స్థితికి తగినట్లుగా ఉంచాలని , గురుకుల ఉపాధ్యాయులకు ప్రమో షన్లను కల్పించాలని, 317 బదిలీల వ్యత్యాసాలను సవరించాలని, ఉపాధ్యా యులకు 010 పద్దు కింద జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు, రెగ్యులర్ డిప్యూటీ వార్డెన్‌లను నియమించాలని, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందించాలని, 2004 తర్వాత రెగులరైజ్ అయిన వారికి పాత పెన్షన్ అందించాలని ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు. గురు, శుక్ర వారాల్లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శనలు, 22, 23 తేది లలో జిల్లా కలెక్టర్లకు మోమోరాండంల సమ ర్పణ, 28న హైదాబాద్‌లో మహాధర్నా ను నిర్వహి ంచనున్నట్లు వారు తెలిపారు. గురుకులాల సంద ర్శనలో గురుకులాల రాష్ట్ర బాధ్యులు ఎల్లయ్య, శ్రీని వాస్, రంజిత్, జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి మండల భాధ్యులు గోవర్ధన్, ప్రభాకర్, మారెడ్డి లు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ జోలికొస్తే బీజేపీకి ఉనికి లేకుండా చేస్తాం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి నేతల దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-తొర్రూరు





జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జోలికి వస్తే బిజెపి నాయకుల ఉనికి లేకుండా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఢిల్లీ బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తన్వీంధర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో ధర్నా చేసి ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి మాజీ ఎమ్మెల్యే తన్వీందర్‌సింగ్‌ల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్‌రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, వెంకటాచారి, దొంగరి శంకర్, వెన్నం సోమిరెడ్డి, పాడ్యా రమేష్‌నాయక్, అరవింద్, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, జలగం వెంకన్న, ఇమ్మడి శ్రీనివాస్, అభిరామ్, బోలగాని శ్రీనివాస్, మేఘ్యానాయక్, రంగయ్య, దేవుడు, మధు, చంటి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర:

రాహుల్ గాంధీపై బీజేపీ నేతల అనుచిత వ్యాఖ్యలపై నిరసన తెలుపుతూ..మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బీజేపీ నాయకుల దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకుడు తన్వీందసింగ్ ఆరా ఓ పబ్లిక్ మీటింగ్ లో మాట్లాడుతూ మీ నానమ్మకు పట్టిన గతే నీకు పడుతుందని రాహుల్ గాంధీని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. బీజేపీ నేత వ్యాఖ్యలు సరికాదన్నారు. అతనిపై బీజేపీ కార్యవర్గం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, మండలం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ జాను, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాంనాయక్, పన్నీర్ వేణు, లింగమూర్తి, అన్నపురం వినోద్, ముత్తినేని శ్రీనివాస్, సంకేపల్లి రవీందర్ రెడ్డి, సంపత్, బానోత్ వెంకన్న, గోపాల్, సోమన్న నాయక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్ఎస్ ప్లాజా గణపయ్యకు వీడ్కోలు
వంద మంది కళాకారులతో ప్రత్యేక నృత్యాలు
అలరించిన కళాకారుల ప్రదర్శనలు

నవతెలంగాణ-మరిపెడ



పదకొండు రోజుల పాటు భక్తులచే విశేష పూజలందుకున్న ఆర్ఎస్ ప్లాజా గణనాథుడు బుధ వారం గంగ ఒడికి చేరుకున్నాడు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 7వ వార్డులో ఆర్ఎస్ ప్లాజా గణేష్ కమిటీ ఏర్పాటు చేసిన వినాయకుడికి రేసు సునీతా-సత్తిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వీడ్కోలు ఘనంగా చేశారు. తొలుత లడ్డు వేలం పాట నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 11రోజుల పాటు ప్రతి రోజు ఓ కార్యక్రమం ఏర్పాటు చేసి స్థానికుల్లో భక్తి భావం పెంపొందేలా కార్యక్రమాలు నిర్వహించారు. పదవ రోజు కమిటీ నేతృత్వంలో సుమారు 2000మందికి మహా అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజు వినాయకుడి నిమజ్జన కార్యక్రమానికి పలు రాష్ట్రాల నుంచి ప్రత్యేక కళాకారులను రప్పించి వారి నృత్యాలతో భక్తుల జైజైకారాలతో గణపయ్యను గంగ ఒడికి చేర్చారు. వినాయక నిమజ్జన శోభాయాత్ర లో కర్ణాటక టీం నుంచి మహిళ తీన్మార్ బ్యాండ్, పురుషుల తీన్మార్ బ్యాండ్, కేరళ టీం తబలా వాయిద్య కళాబృందం, హైదారాబాద్ టీం అమ్మవారి అవతార కళాబృందం వేములవాడ టీం నుంచి రాజన్న డప్పు వాయిద్యాల కళాబృందం, మహిళల కోలాటాల బృందాలు పాల్గొని భక్తి భావం పెంపొందేలా ప్రదర్శనలు ఇచ్చారు. స్వామి వారి శోభాయాత్ర ఆద్యంతం చేపట్టిన కార్యక్రమాలు చూపరులను కట్టి పడేశాయి. ఈకార్యక్రమంలో పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా ఎదగాలి

నవతెలంగాణ-మరిపెడ

విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా ఎదగాలని మహాత్మా గాంధీ జ్యోతి బాపు పూలే గురుకుల పాఠశాల (బాలికలు) మరిపెడ ప్రిన్సిపాల్ అనిత అన్నారు. బుధ వారం మరిపెడ పట్టణ కేంద్రంలోని జిల్లా "మహిళా సాధికారత కేంద్రం" ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిత అధ్యక్షతన "బేటి బచావో" "బేటి పడావో" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండరల్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ బాలల హక్కుల గురించి ఆమె వివరించారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, పోక్సోచట్టాలు, వ్యక్తిగత పరిశుభ్రత,హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181, 100,1930 చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సౌజన్య, సంధ్యరాణి, విద్యార్థులు పాల్గొన్నారు .

జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్

నవతెలంగాణ-గార్ల:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా ఎస్ఎ రైటింగ్, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలు ఉన్నత అధికారులకు అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ ఐవీ రాజకుమారి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్పీవో అడపాల ప్రసాదరావు, అధ్యాపకులు చాంద్, సత్యనారాయణ, బి.జోగ్య, వి.రవీందర్, జి.సోమన్న, ఎ.నాగేశ్వరరావు, బి.రాంబాబు, యు.శ్రీనివాస్, జి.సుజాత, ఎ స్రవంతి, ఎస్. సంధ్య విద్యార్థులు పాల్గొన్నారు.



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..
వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ..

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రపంచ వ్యాప్తంగా ఎవరికీ ఎలాంటి ఆపద ఎదురైనా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదుకునే కార్యక్ర మాలను సామాజిక బాధ్య తగా భుజాన వేసుకుని చేస్తుం దని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి తెలిపారు. మహబూ బాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు తెగడంతోపాటు వాగులు పొంగి ప్రవహించిన వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులకు వివిధ రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని రావిరాల, బాలిని ధర్మారం, దుబ్బ తండా, మోదుగు తండా, మహబూబాబాద్ పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో వరద బాధితులు సుమారు ఐదు వందలమందికి వంట సామాగ్రితో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేపట్టారు. క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సరుకుల పంపిణీ విషయంలో ఎక్కడా చిన్న వివాదం రాకుండా ప్రభుత్వ అధికారుల సహకారంతో విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో వైస్ గవర్నర్లు చంద్రశేఖర్ ఆర్య, సుధాకర్ రెడ్డి రీజియన్ చైర్మన్ వెంకటరెడ్డి జోన్ చైర్మన్ రావుల రవిచంద్రారెడ్డి, లయన్స్ సభ్యులు రేవూరి రామనారెడ్డి, హరికిషన్ రెడ్డి నాగవాణి, చందా అశోక్‌రెడ్డి, సిద్దార్థ పరకాల శ్రీనివాస్‌రెడ్డి, పీవీ ప్రసాద్, కేశవరావు అనుమాల వెంకటేశ్వర్లు, పరకాల రవీందర్‌రెడ్డిలు పాల్గొన్నారు..

భారీగా పెరిగిన వంట నూనె ధరలు
బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వెంకన్ననాయక్

నవతెలంగాణ-బయ్యారం:

కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు భారీ షాక్ ఇచ్చిందని, వంట నూనెలు సలసల కాగుతున్నాయని, ఆ వేడిలో సామాన్యుడు విలవిలాడుతున్నాడని శనివారం నుంచి వంట నూనె లీటరు ధర రూ.20 వరకు పెరిగిందని బహుజన సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్కసారిగా రూ.15 నుంచి రూ.20 తర్వాత పెంపుతో వినియోగదారుల్లో ఆగ్రహం నెలకొందని, దుకాణదారులు నిల్వ ఉన్న సరుకులు కూడా అధిక ధరలకు విక్రయించటం ఏంటంటూ ప్రజలు ఆగ్రహిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు భారీ షాక్ ఇచ్చిందని, వంట నూనెల పై దిగుమతి సుంకాన్ని 20 శాతం వరకు పెంచేసిందని, దీంతో సన్ ఫ్లవర్, సోయాబీన్, రిఫైన్డ్ పామాయిల్, వేరు శనగ పై ఇంపోర్ట్ టాక్స్ 12.5 శాతం నుంచి 32.5 శాతానికి చేరిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గార్ల మండల అధ్యక్షుడు సుధాకర్ నరేష్, సురేష్ , మహేష్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దల పండుగ

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలోని ఆదివాసి గిరిజనులు పెద్దల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ మాసంలో ఉత్తర కార్తె మొదటి బుధవారం ఈపండుగను రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసి గూడాలలో జరుపుకోవడం జరుగుతుందని, గిరిజనుల అతిపెద్ద జాతరైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర తర్వాత రెండవ ఆదివాసి కోయల పెద్దల పండుగ రోజున కుల పెద్దలంతా ప్రకృతి దేవతలను పూజించుకొని పూర్వికులను స్మరించుకుంటూ ప్రకృతి దేవతలకు కోళ్లను సమర్పించడం జరుగుతుంది. అదేవిధంగా కొత్తగా పెళ్లయిన వధూవరులను కులపెద్దల సమక్షంలో కలుపుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో కులపెద్దలు పొడుగు కృష్ణమూర్తి, చాపల నాగయ్య, దారం స్వామి, ఐలబోయిన వీరయ్య వాసం భద్రయ్య, పూణేం సమ్మయ్య, వెనక వెంకన్న, మోకాళ్ళ వెంకన్న, చాపల లక్ష్మీ నర్సు, ముయ్యబోయిన వెంకన్న, పెనుక ప్రభాకర్, బత్తుల శ్రీనివాస్, కాక నరసయ్య, పొనక ప్రశాంత్, అల్లం శ్రీను, గొప్ప కార్తీక్, సోలం పెద్దలు పాల్గొన్నారు.

హిందూ ముస్లింలు కలిసి దొరల దోపిడి పై తిరగబడ్డారు
సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

1948నుండి 1951 వరకు సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం హిందూ, ముస్లిం మతాల మధ్య తగాదా కాదని రెండు మతాలవారు కలిసి దొరల దోపిడీపై తిరగబడ్డారని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. డివిజన్ కేంద్రం తొర్రూర్ లో సెప్టెంబర్ 13 నుంచి 18 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట విజయాలను వివరించే సదస్సును తొర్రూర్ అన్నారం రోడ్డులో శ్రీరామ్ పుల్లయ్య అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడారు. హిందూ, ముస్లిం కొట్లాటలను సృష్టిస్తున్న మోడీ సర్కార్ కుట్రలను అర్థం చేసుకోవాలని రవి కోరారు. తెలంగాణ యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, గద్దల వెంకటయ్య రాములు, బాలు, సంతోష, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నైజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగాపోరాడింది కమ్యూనిస్టు పార్టీ
సీపీఐ మండల కార్యదర్శి బైసా స్వామి

నవతెలంగాణ-నెల్లికుదురు

నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడింది భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ మండల కార్యదర్శి బైసా స్వామి అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి, నైనాల, మునిగలవేడు గ్రామాలలో తెలంగాణ సాయుధ పోరాటాల వారోత్సవాలను ఘనంగా బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిందే భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చిర్ర వెంకన్న, తూటి వెంకటరెడ్డి చిర్రా సత్యనారాయణ, నీలం తిరుమలేష్, శ్యామల, మహేష్, వెంకన్న, లక్ష్మీ, నరసమ్మ, ఈశ్వరమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..

నవతెలంగాణ-తొర్రూరు

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని లయన్ పిడిజి డిస్ట్రిక్ట్ క్యాబినెట్ అడ్వయిజర్ డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని గురుపూజోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ సేవాతరుణి అధ్యక్షురాలు లయన్ మాధవ పెద్దివాణి అధ్యక్షతన బుధవారం ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, పెద్ద వంగర, దంతాలపల్లి, నెల్లికుదురు, నర్సింహులపేట మండలాలలో పని చేస్తు విద్యా బోధనతో పాటు విద్యార్థుల కోసం వివిధ రకాలుగా కృషి చేస్తున్న ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను, మండల ఆఫీసర్ల సలహాల మేరకు ఎంపిక చేసి 12 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తొర్రూరు,పెద్ద వంగర మండల ఎంఎస్ఓలు ఎం.బుచ్చయ్య, బుదారపు శ్రీనివాస్,చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎ.విజయ్ కుమార్, క్లబ్ జోన్ చైర్మన్ ఆర్ శ్రీదేవి, ఎస్‌డబ్ల్యూసీ కోఆర్డినేటర్ టి శారదా, డిస్ట్రిక్ట్ కాబినెట్ చైర్మన్, డా.ఎస్ నాగవాణి ఎంజేఎఫ్, డిస్ట్రిక్ట్ కాబినెట్ మెంబెర్ వి.శైలజ ఎంజేఎఫ్,క్లబ్ అడ్మిని స్ట్రేటర్ పి.రజిత,సెక్రెటరీ ఎ.రాధిక,ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ టి.శ్రీదేవి రెడ్డి ఎంజేఎఫ్, సబిత సేవా తరుణి సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ-సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపకులు కళాశాల ఆవరణంలోని పిచ్చి మొక్కలను, ముళ్ళ పొదల తొలగించి పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతపై యువత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు కవిరాజు, రఘురాం, పెద్దూరి వెంకటేశ్వర్లు, కక్కెర్ల రామ్మూర్తి, భూక్యా నాగేశ్వరరావు, దూపటి శ్రీనివాస్, ఎనమాల సుధాకర్, కందికొండ బాబు, కూన సతీష్, దేశెట్టి యాకన్న, కొత్తా సుభాష్, అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు చిన్నవంగర లో 'భూ న్యాయ శిబిరం'

నవతెలంగాణ-పెద్దవంగర :

భూసమస్యలను సృష్టించిన ధరణి పోర్టల్‌ను రద్దు చేసి దాని స్థానంలో భూమాతను తీసుకొస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేని ఫెస్టోలో హామీ ఇచ్చింది. అందులో భాగంగా లీఫ్స్ సంస్థ రంగారెడ్డి జిల్లా యాచారం మండలాన్ని దత్తత తీసుకుని పది గ్రామాల్లో భూ న్యాయ శిబిరాలను నిర్వహించింది. భూ సమస్యలను గుర్తించి, రెవెన్యూ రికార్డులు పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి సమ ర్పించింది. అలాగే లీఫ్స్ సంస్థ గతంలో మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల పరిధిలోని చిన్నవంగర, బొమ్మకల్ గ్రామాలనూ దత్తత తీసుకుంది. ఇక్కడ కూడా సమస్యలను అధ్యయనం చేసి నివేదికను సర్కార్‌కు సమర్పించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. నేడు చిన్నవంగరలో 'భూన్యాయ శిబిరం' భూమి హక్కుల పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు లీఫ్స్ సంస్థ సలహాదారుడు కరుణాకర్ దేశాయ్ బుధవారం తెలిపారు. భూ న్యాయ శిబిరానికి లీఫ్స్ అధ్యక్షుడు భూమి సునీల్ కుమార్, వ్యవసాయ సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సీఎంఆర్‌వో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.లచ్చిరెడ్డి, రెవెన్యూ చట్టాల నిపుణులు హాజరు కానున్నారు.

మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ
50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గత వారం రోజుల క్రితం మృతి చెందిన అజిత్, ఎస్‌కే పాషాల కుటుంబాలకు టిఆర్ఎస్ నాయకులు బుధవారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆర్థిక సాయం అందజేసి 50 కేజీల బియ్యం అందించారు . ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈపరామర్శలో మండల ఉపాధ్యక్షులు కాల్సాని వేణు మాధవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్. మండల మాజీ కో- ఆప్షన్ సభ్యులు రహీం పాషా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్‌సింగ్, సంపంగి రాములు, ఏదునూరి వెంకన్న, భూక్య సురేష్‌నాయక్, మాలోతు రాజారాం, మండల కుమార్, ఎండీ. హైమద్, బొంత రాములు దోమ వెంకన్న, దోమ రామలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి చిత్ర పటానికి నివాళి..

నవతెలంగాణ-గార్ల

:మండల కేంద్రంలోని కొలిమి కొట్టంబజార్‌కు చెందిన ఉపాధ్యాయుడు పొట్టబత్తిని సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం మిత్రుడు సైదులు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉపాధ్యాయుడుగా ఉన్నత ఆశయాలు కలిగిన బోధకుడిగా ఎంతో పేరు సంపాదించుకున్న సైదులు మరణం ఉపాధ్యాయరంగానికి తీరని లోటని అన్నారు. సైదులు కుటుంబానికి సంతాప, సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాళోత్ శివ, రాష్ట్ర అధ్యక్షులు ఈరు, ఏటిఎఫ్ రాష్ట్ర నాయకులు మోకాళ్ళ రామచంద్రు, గంగావత్ భాస్కర్, బానోత్ భోజ్య, బి.వీరు, కె. నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.